సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 5 జూలై 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 254

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞కరెంట్ అఫైర్స్
☞నమూనా ప్రశ్నాపత్రాలు
☞విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం దశమి సా.6.20 వరకు, స్వాతి రా.8.05 వరకు వర్జ్యం రా.2.17 నుంచి 4.03 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.32 నుంచి 7.17 వరకు

## మీ ప్రధాని మా
# బీహారీ బిడ్డ



6లో

- నవ భారత్‌కు ఆకాశం కూడా హద్దు కాదు
- ట్రినిడాడ్ అండ్ టోబాగో లోని ప్రవాస భారతీయులతో ప్రధాని మోడీ
- మోడీ గౌరవార్థం సంప్రదాయ విందు ఏర్పాటు

## ఆగస్టు నుంచి కొత్త
# పాసు పుస్తకాలు



2లో

- పేదలకు ఇళ్ల స్థలాలపై రెవెన్యూ, మునిసిపల్, హౌసింగ్ మంత్రులతో సబ్ కమిటీ
- అభ్యంతరం లేని నివాస స్థలాలకు డిసెంబర్‌లోగా రెగ్యులరైజేషన్ పూర్తి
- 2027 డిసెంబర్ నాటికి రీ సర్వే 2.0
- భూ వివరాలు దృశ్యరూపంలో కనిపించేలా ప్రత్యేక పోర్టల్
- ప్రోటోకాల్ విధుల నుంచి రెవెన్యూ సిబ్బందికి మినహాయింపు
- ఏ మంత్రి పర్యటనకు వెళితే ఆ శాఖ అధికారులే ప్రోటోకాల్‌లో వెళ్లేలా ఆదేశాలు
- సచివాలయంలో నిర్వహించిన రెవెన్యూ శాఖపై రివ్యూలో సీఎం చంద్రబాబు

### ఆర్థిక వివరాలిస్తేనే పరిహారమా?
విమాన ప్రమాద బాధిత కుటుంబాల ఆవేదన..!

### పాకిస్తాన్‌కు మైక్రోసాఫ్ట్ గుడ్ బై
25 ఏళ్ల తర్వాత ఆఫీస్ క్లోజ్


## ఉద్యోగాల కల్పనకు
# మిషన్ మోడ్‌తో ప్రజల్లోకి

- మూడు నెలలకోసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణ
- నైపుణ్యాభివృద్ధి విభాగంపై సమీక్షలో మంత్రి లోకేష్ ఆదేశాలు



3లో


## లాభాల్లో స్టాక్
# మార్కెట్‌లు



- 193 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 55 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- డాలర్‌తో పోలిస్తే 17 పైసలు బలపడిన రూపాయి

వివరాలు-5లో

## అప్పుల కుప్పగా
# అగ్రరాజ్యం



- 5 ఏళ్లలో 17 ట్రిలియన్ డాలర్ల పెరుగుదల
- అమెరికా చరిత్రలో ఇదే అధికం

వివరాలు-6లో

## పన్ను ఎగవేతదారులను
# కట్టడి చేయాలి

**రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**



2లో

దేశవ్యాప్తంగా వస్తున్న జీఎస్టీ పన్నుల సరళిని పరిశీలించడానికి ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ శుక్రవారం న్యూఢిల్లీలో సమావేశమైనది. గోవా ముఖ్యమంత్రి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సభ్యులుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారు అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సభ్యులుగా గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ పి. సావంత్ కన్వీనర్‌గా ఉన్నారు.

## 2029లో మీరెలా అధికారంలోకి
# వస్తారో చూస్తా

### వైసీపీకీ సవాల్ విసిరిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్

- మార్కాపురంలో రూ.1,290 కోట్ల తాగునీటి పథకానికి పవన్ శంకుస్థాపన
- రంపాలు, కుత్తుకలంటూ బెదిరిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టీకరణ
- గత పాలకుల్లో ఇంకా రౌడీయిజం ఆలోచనలు ఉన్నాయని ఆరోపణ
- సామాన్యులను భయపెడితే సహించేది లేదని తేల్చిచెప్పిన పవన్



3లో

ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించారు. నరసింహపురంలో 12 ఎకరాల్లో రూ.1,290 కోట్లతో చేపట్టబోయే అతిపెద్ద తాగునీటి పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు.

## కృత్రిమమేథతో భూ సమస్యలకు
# పరిష్కారం

- బ్లాక్ చైన్ టెక్నాలజీతో మోస పూరితమైన రిజిస్ట్రేషన్లకు, ఎంట్రీలకు అడ్డుకట్ట
- క్యూ ఆర్ కోడ్‌తో నాణ్యమైన పట్టాదారు పాస్ పుస్తకాలు ఆగస్టు 15న పంపిణీ
- సీఎం అధ్యక్షతన రెవిన్యూ శాఖపై జరిగిన సమీక్షలో పలు కీలక నిర్ణయాలు

అత్యాధునిక సాంకేతికత, కృత్రిమ మేథ సహకారంలో ఆధార్, సర్వే నంబర్లను లింక్ చేయడం ద్వారా భూ వివాదాలు, సమస్య లను శాశ్వత పరిష్కరించే దిశగా పటిష్టమైన చర్యలను ప్రభుత్వం చేపడుతున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు.



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పర్యాటక కేంద్రంగా
# అల్లూరి పార్క్

- అధికారికంగా అల్లూరి జయంతి కార్యక్రమం
- అల్లూరి పోరాట స్ఫూర్తి
- స్పీకర్ అయ్యన్న పాత్రుడు



2లో

గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలోని అల్లూరి స్మారక పార్కులో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు గారి 128వ జయంతిని ఆడంబరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, ఎంపీలు సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పీ తుహీన్ సిన్హా తదితరులు హాజరయ్యారు.

## ఎన్నికల హామీలను 90 శాతం అమలు చేశాం

- కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తుంది
- అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా సీఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారు
- ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలోకి తీసుకొచ్చేందుకు నిరంతరం కృషి
- సుపరిపాలనలో- తొలి అడుగు కార్యక్రమం పట్ల ప్రజల స్పందన అద్భుతం

# ఇక యుద్ధమే

- బీసీ రిజర్వేషన్‌ల అమలుకై పోరాటాన్ని ఉధృతం చేస్తాం
- స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్

స్థానిక సంస్థలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం గా ఉండాలని ఆర్ కృష్ణయ్య బీసీ లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో పెట్టింది కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేశారు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ రాష్ట్రంలోని ప్రతి సభలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించారు.



3లో

## రోజూ రూ.1.25 లక్షల
# ఆదాయం



- ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ వీడియో నిజం కాదు
- డీప్‌ఫేక్ వీడియోలతో అమాయకులను దోచుకొనేయత్నం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ప్రకటన

వివరాలు-6లో

సూర్య
విజయవాడ
శనివారం
5 జూలై 2025






# 20 వేల సైకిళ్ల పంపిణీ చేయనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఈనెల 11న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టిన రోజు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూళ్లలో చదివే టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులతోపాటు భారీ ఎత్తున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. తన పార్లమెంట్ పరిధిలోని జిల్లాల వారీగా చూస్తే.... కరీంనగర్ జిల్లాలో పదో తరగతి చదువుకునే బాలబాలికలు 3096 మంది ఉన్నారు. రాజన్న సిరిసిల్లలో 3841, జగిత్యాల జిల్లాలో 1137, సిద్దిపేటలో 783, హన్మకొండ జిల్లాలో 491 మంది వెరసి 9348 మంది బాలబాలికలు టెన్త్ క్లాస్ అభ్యసిస్తున్నారు. అట్లాగే కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో 66 డివిజన్లు ఉన్నాయి. ఒక్కో డివిజన్ కు 50 చొప్పున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. వీటితోపాటు ఒక్కో మండలానికి వంద చొప్పున సైకిళ్లను అదనంగా పంపిణీ చేస్తారు. అట్లాగే హుజూరాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి, కొత్తపల్లి మున్సిపాలిటీల పరిధిలో ఒక్కో వార్డుకు 50కి చొప్పున పంపిణీ చేస్తారు. ఇక గ్రామ పంచాయతీల వారీగా 10 నుండి 25 సైకిళ్ల చొప్పున పంపిణీ చేయనున్నారు. వెరసి తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు సైకిళ్ల తయారీలో పేరుగాంచిన ప్రముఖ సంస్థకు నెల రోజుల క్రితమే ఆర్డర్ కూడా ఇచ్చారు. ఇప్పటికే 5 వేల సైకిళ్లు కరీంనగర్ కు వచ్చాయి. తొలి దశలో ఐదు వేల సైకిళ్లను ఈనెల 8 లేదా 9వ తేదీన పంపిణీ చేసేందుకు బండి సంజయ్ సిద్ధమయ్యారు.

# సరైన సమయంలో సాయం... నిరంతర మార్గనిర్దేశనం

● పేదరికంపై యుద్ధం చేయాలి... చరిత్ర సృష్టించాలి ● ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవడానికి పీ4 అద్భుతమైన వేదిక ● బంగారు కుటుంబాలకు సంక్షేమంలో కోత ఉండదు ● పీ4 అమల్లో బాపట్ల జిల్లా టాప్ ● పీ4 అమలుకు వివిధ స్థాయిల్లో రెండు కమిటీలు, రెండు ఛాప్టర్లు ఏర్పాటు ● పీ4 లోగోను ఖరారు చేసిన ముఖ్యమంత్రి ● సీఎం నేతృత్వంలో స్వర్ణాంధ్ర-పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం ● వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న పీ4 విధానంపై కీలక అడుగులు పడ్డాయి. స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగింది. రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన ఈ జనరల్ బాడీ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. పీ-4 పథకం సమర్థవంతంగా అమలుకు రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడ్వైజరీ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే జిల్లా, నియోజకవర్గం స్థాయిలో పీ4 ఛాప్టర్లు ఏర్పాటుకు జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆయా కమిటీల్లో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ సహా ఇన్ఛార్జ్ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారు. పీ4 స్ఫూర్తిని చాటేలా రూపొందించిన లోగోను ముఖ్యమంత్రి ఖరారు చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.

**పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లండి**

పేదల బతుకుల్లో వెలుగును నింపేలా పీ4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. పేదలు, ధనికుల మధ్య అంతరాలు తగ్గించేలా పీ4 విధానం అమలు చేస్తున్నాం. గతంలో జన్మభూమి అని పిలుపు ఇస్తే మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు పీ4 అంటున్నాం.. మంచి స్పందన వస్తోంది. ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేలా లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలి. ఇక పీ4 బంగారు కుటుంబాలకు చేయూతనిచ్చే మార్గదర్శులు పాత్రపై మరింత క్లారిటీకి రావాలి. బంగారు కుటుంబాలు అన్ని అంశాల్లో సాధికారత సాధించేలా.. వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేలా మార్గదర్శులు గైడ్ చేస్తూ ఉండాలి. అవసరమైన సమయంలో సాయంతోపాటు.. నిరంతర మార్గనిర్దేశనం చేసేలా మార్గదర్శులు ఉండాలి. కొందరు మార్గదర్శులు.. ఒక్కసారి ఆర్థిక సాయం చేస్తే సరిపోతుందేమోనని భావిస్తున్నారు. ఇలాంటి వారి సాయాన్ని పీ4 వేదికగా పేదలకు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమే. కానీ దత్తత తీసుకున్న పేద కుటుంబాలకు నిరంతరం గైడెన్స్ ఇచ్చే మార్గదర్శులను గుర్తించండి. వివిధ నియోజకవర్గాల పరిధిలో ఉండే ఎన్ఆర్ఐలు.. వివిధ పరిశ్రమలు.. ధనవంతులు ఎవరో గమనించాలి. వివిధ రూపాల్లో పేదలకు సేవలు అందించే వారిని గుర్తించండి. ఇలాంటి వారిని పీ4 వేదిక మీదకు తీసుకురావాలి. అని ముఖ్యమంత్రి చెప్పారు.

**సంకల్పం తీసుకుందాం... పేదరికం లేని సమాజం స్థాపిద్దాం..**

పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా పని చేయాలి. పీ4 విధానం ద్వారా రాష్ట్రంలో 2029 నాటికి పేదరికాన్ని రూపుమాపాలి. ఇలా చేయాలంటే మామూలు విషయం కాదు. పేదరికంపై యుద్ధం చేయాలి.. అప్పుడే చరిత్ర సృష్టించగలం. దీనికి సంకల్పం తీసుకోవాలి. సంకల్పం తీసుకుంటే ఎంతటి అసాధ్యాన్నైనా సుసాధ్యం చేయవచ్చు. మారుతున్న పరిణామాలను గమనించాలి. ఒకప్పుడు పీపీపీ మోడల్ అన్నాం. ఇప్పుడు వీజీఎఫ్ అనే కొత్త విధానం వచ్చింది. వీటిని అందిపుచ్చుకుంటే రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. అదే విధంగా గతంలో జన్మభూమి ద్వారా సమాజానికి సేవ చేయాలనే విధానాన్ని అందిపుచ్చుకున్నాం. గ్రామాల్లో, పట్టణాల్లో పెద్ద ఎత్తున ఆస్తులను సృష్టించుకున్నాం. ఇప్పుడు పీ4 విధానం ద్వారా పేదలకు సాయం చేస్తూ.. ఆర్థిక అసమానతలు తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన టాప్ 10 శాతం మంది.. అట్టడుగున పేదరికంలో ఉన్న 20 శాతం మందితో అనుసంధానం చేసే విధానమిది. సమాజంలోని వనరులను ఉపయోగించి పైకి ఎదిగిన వారు.. ఇప్పుడు గివ్ బ్యాక్ పాలసీపై ఫోకస్ పెడుతున్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్, వేదాంత, జీఎమ్మార్ వంటి సంస్థలే దీనికి ఉదాహరణ. అని చంద్రబాబు వివరించారు.

**సంక్షేమానికి అదనంగా పీ4**

బంగారు కుటుంబాలుగా ఎంపికైన వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో ఎలాంటి కోత ఉండదు. ఈ విషయాన్ని గతంలోనే చెప్పాను. ఇప్పుడూ మళ్లీ చెబుతున్నాను. సంక్షేమ పథకాలకు.. పీ4కు లింకు ఉండదని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పండి. సంక్షేమాన్ని కొనసాగిస్తూనే.. బంగారు కుటుంబాలకు ఆర్థిక చేయూత అందుతుంది. సంక్షేమం అందిస్తే పేదరికం పోదు. ఇలా అయితే.. 75 ఏళ్లుగా ఎంతో ఖర్చు పెడుతున్నాం.. కానీ పేదరికం తొలగిపోవడం లేదు.. పేదల ఆర్థిక ఎదుగుదలకు సరైన సమయంలో సరైన గైడెన్స్ అవసరం.. చాలా మంది చిన్న కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లే.. వారి వారి రంగాల్లో రాణించారు. పేదలకు ఓ గైడింగ్ ఫోర్స్ ఉండేందుకే పీ4 విధానాన్ని అమలు చేస్తున్నాం. బంగారు కుటుంబాల్లోని యువత, విద్యార్థుల కెరీర్ ను సెటిల్ చేసేలా మార్గదర్శులు చూడాలి. ఎన్నో ఆలోచనలు ఉన్నా.. పేదరికం కారణంగా చాలా మంది ఏం చేయలేకపోతున్నారు. బంగారు కుటుంబాల్లోని వ్యక్తుల ఆశలు.. ఆశయాలకు ఆలంబనగా మార్గదర్శులు నిలవాలి. ప్రభుత్వం ఇచ్చే దానికి అదనంగా మార్గదర్శకులు సహకరించాలి. ప్రజలే ఆస్తిగా పరిగణించాలి. మార్గదర్శుల ఎంపిక కోసం.. పేదలకు సాయం చేయాలని కోరుతూ నేను చాలా మందితో మాట్లాడాను. చాలా మంది మోటివేట్ అవుతున్నారు. పేదలకు సాయం చేసేందుకు చాలా మంది ముందుకు వస్తున్నారు. అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**ప్రజల్లోకి వెళ్లడానికి... మంచి పేరు తెచ్చుకోవడానికి వేదిక పీ4**

మంచి పేరు తెచ్చుకుంటే కిక్ వస్తుంది. మంచి పేరు కోసం పేదలకు సేవ చేసే వారు ఉన్నారు.. ఆర్థికంగా సాయం చేసే వారున్నారు. వీళ్లని గుర్తించాలి. అలాగే ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవడానికి ప్రజా ప్రతినిధులకూ పీ4 అద్భుతమైన వేదిక. ప్రతి నియోజకవర్గంలోనూ 6-10 వేల పేద కుటుంబాలు బంగారు కుటుంబాలుగా ఎంపిక కానున్నాయి. ఎమ్మెల్యేలకు ఇంతకు మించిన పెద్ద అవకాశం ఉండదు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. నమ్ముకున్న నియోజకవర్గానికి న్యాయం చేయడానికి ఈ స్కీంను వినియోగించుకోవచ్చు. పీ4 అమలు విషయంలో అందరి మధ్య పోటీ రావాలి. ఎమ్మెల్యేల మధ్య పోటీ.. అధికారుల మధ్య పోటీ ఉంటుంది. స్థానికంగా ఏయే నియోజకవర్గాల్లో పరిశ్రమలు ఉంటే.. వారు ఆయా నియోజకవర్గాల్లోని బంగారు కుటుంబాలను అడాప్ట్ చేసుకునే విధానాన్ని అమలు చేస్తాం. ఇక పరిశ్రమలు లేని నియోజకవర్గాలు.. ధనవంతులు పెద్దగా ఉండని ఏజెన్సీ ఏరియాల్లోని బంగారు కుటుంబాలకు మార్గదర్శకులను అటాచ్ చేసే అంశంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోంది. సమాజం కోసం అందర్నీ భాగస్వాములను చేయాలి. ఇక అధికారులు కూడా బంగారు కుటుంబాలు, మార్గదర్శుల వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలి. రియల్ టైమ్ నుంచి డేటాను తీసుకోవాలి. దీని కోసం ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఉంటుంది. అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**పీ4 లోగోకు ఆమోదం**

పీ4 స్ఫూర్తిని చాటేలా రూపొందించిన ఆరు రకాల లోగోలను అధికారులు సీఎం ముందు ఉంచారు. అందరి అభిప్రాయం తీసుకున్న అనంతరం పీ4 లోగోను సీఎం ఆమోదించారు. పీ4 లోగో కూడా ఫైనల్ చేశాం కాబట్టి.. దీన్ని ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పీ4 విధానం పైనా.. దీని వల్ల కలిగే లాభాల పైనా.. పీ4 ద్వారా లబ్ధి పొందిన వారి కేస్ స్టడీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే పేదలకు సేవలందించడానికి ముందుకు వచ్చిన మార్గదర్శులకు సముచిత రీతిలో గౌరవం ఇవ్వాలని సీఎం చెప్పారు. పీ4 అమల్లో బాపట్ల జిల్లా అగ్రభాగంలో ఉందని.. దీనికి కృషి చేసిన ఆ జిల్లా ప్రజా ప్రతినిధులకు, జిల్లా కలెక్టరుకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. పీ4 విధానం ద్వారా ముఖ్యమంత్రి అద్భుత కార్యక్రమాన్ని చేపడుతున్నారని.. దీనికి తమ వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యేలు చెప్పారు. అలాగే పీ4 విధానం అమలు విషయంలో ఉన్న కొన్ని సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైకాపా అధికారంలోకి ఎలా వస్తుందో చూస్తాం..

● మార్కాపురంలో ఛాలెంజి విసిరిన 'పవన్ కళ్యాణ్' ● రూ.1290 కోట్ల వ్యయంతో తాగునీటి పథకానికి శంకుస్థాపన

మార్కాపురం: ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించారు. నరసింహపురంలో 12 ఎకరాల్లో రూ.1,290 కోట్లతో చేపట్టబోయే అతిపెద్ద తాగునీటి పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. దీని నిర్మాణం పూర్తయితే 31 మండలాల్లోని 1,387 గ్రామాలకు నీటి కష్టాలు తొలగనున్నాయి. ఈ కార్యక్రమానికి పవన్ కళ్యాణ్తో పాటు మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి కూడా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టుకు రూ.4వేల కోట్లు కావాలి. భూ పరిహారానికి కొంత మొత్తం కావాలని పేర్కొన్నారు. ఈ తరుణంలో గత వైసీపీ ప్రభుత్వం పై సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవాదాయ భూములను గత ప్రభుత్వం ఇష్టారీతిన దోపిడీ చేసిందని పవన్ కళ్యాణ్ విమర్శించారు. దేవుడి భూములు దోచుకున్న వాళ్లెవరూ మిగలరు. అన్యాక్రాంతమైన భూములపై విచారణ జరిపిస్తాం అని హామీ ఇచ్చారు. పశ్చిమ ప్రకాశంలో సమస్యలన్నీ పరిష్కరిస్తా, కానీ కొంత సమయం కావాలి. డబ్బుతో ఎన్నికల్లో గెలిచిన వాళ్లు, ప్రజా సమస్యలపై దృష్టిపెట్టడం లేదని వ్యాఖ్యానించారు. చంద్రబాబు లేకపోతే ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేవాళ్లు ఉండరు. కూటమిలో చంద్రబాబు, నాకు మధ్య స్పష్టత ఉంది. ఎవరిపాత్ర ఏంటనేది మాకు స్పష్టంగా తెలుసని పవన్ కళ్యాణ్ తేల్చి చెప్పారు.

**కూటమిలో ఎక్కువా తక్కువా కాదు..అందరూ సమానమే..:** కూటమిలో కొన్ని విభేదాలు ఉంటే ఉండొచ్చు. నాయకులు తిట్టుకుంటూ ఉండకూడదు. ఎంతో నమ్మకంతో బాధ్యత పెట్టారు. కూటమిలో ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ కాదు. అన్ని వేళ్లు ఒకలా ఉండవు కానీ అన్ని వేళ్లు కలిస్తేనే పిడికిలి అని తెలిపారు. ఒకరిని ఒకరు గౌరవించుకోవాలి. మేము ఏ పార్టీని తగ్గించి మాట్లాడలేదు. కొందరు అధికారంలోకి వస్తే అంతు చూస్తామంటున్నారు. కానీ, అంతు చూడాలంటే మీరు మళ్లీ రావాలి కదా అని పవన్ కళ్యాణ్ ఎద్దేవా చేశారు. మీరు ఎలా వస్తారో మేమూ చూస్తాం అని ఛాలెంజ్ విసిరారు. ఈ తరుణంలో వైసీపీ మీద నాకేం కోపం లేదు. కానీ మనుషులను భయ పెడితే ఊరుకోమని హెచ్చరించారు. మీకు 151 సీట్లు వచ్చినప్పుడు నేను రెండు చోట్లా ఓడిపోయినా అయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎదిరించా అని పవన్ తెలిపారు.

**సినిమా డైలాగులు సరదాకి మాత్రమే..:** ప్రేక్షకులను చీర్ అప్ చేయడానికి సినిమాల్లో డైలాగులు చెప్తామని, నిజ జీవితంలో అవి బాగుండవు అని తేల్చి చెప్పారు. కుత్తుకలు కోస్తాం. మెడకాయలు కోస్తామంటే మేం ఏమైనా కోయించుకోవడానికి చొక్కా విప్పి చూపిస్తామా? అని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. నేను సినిమాల్లో నుంచి వచ్చిన.. కానీ నాకు సినిమా డైలాగులు చెప్పడం ఇష్టం ఉండదు. నేను చెప్పడానికి కూడా ఇబ్బంది పడుతా అన్నారు. ఈ క్రమంలో సింహం గడ్డం గీసుకోదు.. నేను గీసుకుంటా అనే డైలాగులు సరదాకి మాత్రమే అని పవన్ కళ్యాణ్ తెలిపారు.



# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

## నివాళ్లు అర్పించిన నేతలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ..స్వాతంత్ర సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అల్లూరి స్ఫూర్తితో యువత ముందుకు నడవాలి. స్వాతంత్ర సమరయోధులను ఎప్పుడూ మనం స్మరించుకోవాలి. నేటి స్వేచ్ఛ వారి త్యాగఫలేమనన్నది గుర్తుపెట్టుకోవాలి. వారు కలలుగన్న సమ సమాజ స్థాపనకు మనం కృషి చేయాలి. పోరాటంతో వచ్చిన స్వతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరు భవిష్యత్ తరాలకు తెలియజేయాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు, నారా లోకేష్ లు అనునిత్యం ఇటివంటి మహనీయుల స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నారు. ప్రజా శ్రేయస్సుకోసం పనిచేస్తున్నారు. పేదలకు సంక్షేమాన్ని అందించేందుకు పనిచేస్తున్నారు. నేడు కూటమి పాలనలో మన్యంలో జరగుతున్న అభివృద్ధి పనులే దీనికి నిదర్శనం

పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ.భారతీయులను బానిసలుగా చూస్తున్న బ్రిటీష్ మూకలకు ముచ్చెమటలు పట్టించి.. భారత ప్రజలకు స్వేచ్ఛావాయులను అందించేందుకు పోరాడి అమరుడైన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు మనందరికి ఎంతో ఆదర్శం.. ఇటువంటి పోరాట వీరుల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా మనగలుతున్నాం. కావున ప్రతి ఒక్కరు అల్లూరిని ఆదర్శంగా తీసుకొని మంచి సమాజం కోసం ముందుకు నడవాలి. సమాజంలో అసమానతలను రూపు మాపాలి. కుల మతాలకు అతీతంగా అభివృద్ధి వైపు నడవాలి..

దేశం కోసం వారు కన్న కలలను నిజం చేయాలి. వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ.. భావితరాల భవిష్యత్ కు మంచిబాటలు వేయాలి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు:

మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, చైర్ పర్సన్ సజ్జా హేమలత, అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, పర్చూరికృష్ణ, బొద్దులూరి వెంకటేశ్వరరావు, ఎమ్ సత్యవాణి తదితర నేతలు పాల్గొన్నారు.

# ఉద్యోగాల కల్పనకు మిషన్ మోడ్‌తో నైపుణ్యం పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తాం

● సెప్టెంబర్ నాటికి నైపుణ్యం పోర్టల్ ప్రారంభానికి చర్యలు తీసుకోండి! ● మూడు నెలలకోసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణ ● నైపుణ్యాభివృద్ధి విభాగంపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలు ● మంత్రి లోకేష్ కృషితో ఐటీఐల అభివృద్ధికి రూ.600 కోట్లు కేటాయించిన కేంద్రం



ఉండవల్లి: రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా.. యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న సింగిల్ ప్లాట్ ఫామ్ నైపుణ్యం పోర్టల్ ను సెప్టెంబర్ లో ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధి కల్పనకు మిషన్ మోడ్ విధానంలో నైపుణ్యం పోర్టల్ ను ప్రజల్లోకి తీసుకెళ్తాం. ఇందులో 90 రోజులపాటు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. ఈ మేరకు సెప్టెంబర్ 1 నాటికి నైపుణ్యం పోర్టల్ ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి సూచనలకు అనుగుణంగా నైపుణ్యం పోర్టల్ ను తీర్చిదిద్దుతున్నట్లు ఈ సందర్భంగా అధికారులు వివరించారు. మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ.. నైపుణ్యం పోర్టల్ లో ప్రతిఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ఆటోమేటిక్ గా రెజ్యూమ్ సిద్ధమయ్యేలా పోర్టల్ ను తీర్చిదిద్దాలని ఆదేశించారు. అలాగే స్కిల్ అసెస్ మెంట్, అన్ని కంపెనీల్లోని ఖాళీగా ఉన్న ఉద్యోగాల అవకాశాలను యువతకు తెలియజేసి తగిన నైపుణ్యాన్ని పెంపొందించి వారికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమగ్ర సమాచార సేకరణకు వివిధ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి మూడు నెలలకోసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయాల పనితీరుపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రాన్ని క్లస్టర్ల వారీగా విభజించి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించే అంశంపై అధికారులు మంత్రికి వివరించారు.మంత్రి లోకేష్ కృషితో ఐటీఐల అభివృద్ధికి రూ.600 కోట్లు కేటాయించిన కేంద్రం ఇటీవల ఢిల్లీ పర్యటన అనంతరం ఐటీఐల అభివృద్ధికి హబ్ అండ్ స్పోక్ విధానంలో కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం ద్వారా రూ.600 కోట్లు కేటాయించడం జరిగిందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ఓమ్ క్యాప్ విభాగంపైనా సమావేశంలో చర్చించారు. విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనను మరింత సులభతరం చేసేలా ఆయా దేశాల రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరపాలని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష సూచించారు. ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ అండ్ మొబిలిటీ అడ్వైజర్ శ్రీమతి సీత శర్మ, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు తదితరులు పాల్గొన్నారు.

**యూడైస్ ఎన్ రోల్ మెంట్ ను సమర్థవంతంగా చేపట్టాలి**

ఇంటర్ విద్యలో యూడైస్(యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేష్) ఎన్ రోల్ మెంట్ ను సమర్థవంతంగా చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యపై ఉండవల్లి నివాసంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.

ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో 5,00,965 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ.. పదో తరగతి పూర్తైన విద్యార్థులు ఇంటర్ లేదా వృత్తి విద్యా కోర్సుల్లో తప్పనిసరిగా ప్రవేశం పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ విద్యార్థి ఇంట్లో ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు.

ప్రతి విద్యార్థి ఎక్కడ ప్రవేశం పొందారో ట్రాక్ చేయాలని, పాఠశాల విద్యతోనూ సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో నిరక్షరాస్యులకు అక్షర ఆంధ్ర(ప్రాజెక్ట్ అఆ) కార్యక్రమం ఆగస్టు 7వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు అధికారులు వివరించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రతి ఏడాది ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలకు ఇబ్బందులు తలెత్తకుండా లాంగ్వేజ్ సబ్జెక్ట్ మార్కులను మిగతా సబ్జెక్టుల మార్కుల సగటుగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయరామరాజు, సమగ్రశిక్ష ఎస్పీడీ చబి.శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# ఇక యుద్ధమే

● కామారెడ్డి డిక్లరేషన్ ఏమయ్యింది ● బీసీ రిజర్వేషన్ల అమలుకై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తాం ● స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్థానిక సంస్థలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం గా ఉండాలని ఆర్ కృష్ణయ్య బీసీ లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో పెట్టింది కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేశారు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ రాష్ట్రంలోని ప్రతి సభలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించారు. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీయకుండా కోర్టు కొట్టి వేస్తుందని ఊహాగానాలతో పెండింగ్లో పెట్టారు స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది 73 74 వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 2466 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు అయితే న్యాయ నిపుణులతో చర్చించి ఏమైనా న్యాయమైన సమస్యలు భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు ఈ డబ్ల్యూ కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే గెలిచే అవకాశం ఉంది చట్ట ప్రకారమైన న్యాయప్రకారములను రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది వెంటనే జియో తీసి ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఒకవేళ యేసు గెలవకపోతే పార్టీ బాధ్యత లోపాలు ప్రజలు కూడా చూసుకుంటారు బీసీ సంఘాలు చూసుకుంటారు ప్రజా ఉద్యమాల ద్వారా తాడోపేడో తేలుస్తాం కావున తమరు వెంటనే జీవో తీసి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తున్నాం.

# భయం గుప్పెట్లో కరేడు గ్రామం

● గ్రామంలోని భూమినంతా సోలార్ ప్రాజెక్టుకు సేకరించేందుకు ప్రయత్నాలు ● రైతుల్లో ఆందోళన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నెల్లూరు జిల్లా కందుకూరు డివిజన్ ఉలవపాడు మండలంలోని ఓ గ్రామం కరేడు. ఈ గ్రామ పంచాయతీలో సుమారు 15 వేల మంది ప్రజలు నివాసముంటున్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రశాంతంగా ఉన్న గ్రామంలో పిడుగులాంటి వార్త ఇక్కడ ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. రామాయపట్నం పోర్టు వచ్చిన తరువాత ఇక్కడకు అనేక రకాల పరిశ్రమలు వస్తున్నాయని ప్రభుత్వం చెబుతోంది. సముద్ర తీరంలో ఉన్న కరేడులో ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు 8,338 ఎకరాల భూమిని కేటాయిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గత మార్చిలో ప్రకటించింది. అందులో భాగంగానే 4,855 ఎకరాల భూ సేకరణకు జూన్ 22న ఐదు నోటిఫికేషన్లు జారీ చేసింది. కరేడు ప్రధాన గ్రామంతో పాటు రామకృష్ణాపురం, ఉప్పరపాలెం, పెద్దపల్లిపాలెం, పాతపల్లిపాలెం, అలగాయపాలెం, వాక, కొత్త రెడ్డిపాలెం తదితర ప్రాంతాల్లో వ్యవసాయ భూమిని భూసేకరణ నోటిఫికేషన్‌లో ఇచ్చారు. వ్యవసాయ భూమితో పాటు 300కు పైగా ఇళ్లను కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా తొలగిస్తామని నోటిఫికేషన్‌లో ప్రకటించారు. కృష్ణపట్నం పోర్టు నిర్మాణం సమయంలోనూ, అటు తరువాత థర్మల్ ప్రాజెక్టులు, పోర్టుల కోసం సుమారు 50 వేల ఎకరాలు తీసుకోగా ఇందులో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదు. ఇటువంటి సందర్భంలో తమ పొలాలు, ఇళ్లు ఇస్తే తాము ఎలా జీవించాలని ఆందోళన బాటపట్టారు. ఆదివారం జరిగిన పోరాటమే ఇందుకు నిదర్శనం. వీరంతా ఎస్‌సి, ఎస్‌టి, బిసి కులాలకు చెందిన చిన్న, సన్నకారు రైతులు.

కడేరు గ్రామస్తులకు అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలుస్తున్నాయి

ప్రజల అభిప్రాయాలు తీసుకుంటాం : కలెక్టర్

ఈనెల 4న ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని కలెక్టర్ ఒ. ఆనంద్ ప్రజాశక్తికి తెలిపారు. మూడు గ్రామ సభలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలు తీసుకుని ప్రభుత్వానికి తెలియజేస్తాం. ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదు. అన్ని విషయాలు గ్రామసభల్లో చర్చించుకొని ఓ నిర్ణయం తీసుకుంటాం.

39 మందిపై కేసులు

నెల్లూరు జిల్లా కందుకూరు డివిజన్, ఉలవపాడు మండలంలోని కరేడులో భూసేకరణను వ్యతిరేకిస్తూ ఆదివారం రైతులు చేపట్టిన ఉద్యమంపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. కలకత్తా-చెన్నై జాతీయ రహదారిని దిగ్బంధనం చేసి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించారని, పోలీసు, రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించారనే కారణాలతో ఉలవపాడు పోలీసు స్టేషన్‌లో 39 మందిపై నాన్‌బెయిలబుల్ సెక్షన్ కింద కేసులు నమోదైనట్లు తెలిసింది. ఇందులో పాల్గొన్న 25 మంది రైతులు, రైతులను ప్రేరేపించిన 13 మంది నాయకులతో పాటు వీరికి నాయకత్వం వహించిన బి.రామచంద్రయ్యపై కేసులు నమోదు చేసినట్లు తెలిసింది. ఫైల్ నెం.88/2025 కింద కేసు నమోదు చేశారు. సెక్షన్లు, పేర్లను పోలీసులు రహస్యంగా ఉంచినట్లు తెలిసింది.



మా ప్రాణం పోయినా భూమి ఇవ్వం : కోణం వరలక్ష్మమ్మ, కడేరు గ్రామస్తులు

మా కరేడు గ్రామంలో ఇండో సోలార్ ప్రాజెక్టు వచ్చి మా జీవితాలను, మా భవిష్యత్తును చీకటి మయం చేస్తోందని అనుకోలేదు. మా పచ్చని పంట పొలాలను కార్పొరేట్ శక్తులకు ఇవ్వం.

ఉద్యమం ఉధృతం చేస్తాం : మిరియం శ్రీనివాసులు, కడేరు గ్రామస్తులు

కడేరులో పేదల భూముల తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. పేదల భూములు కార్పొరేట్ శక్తులకు ఇవ్వాలని చూస్తున్నారు. ఈ భూమే వారికి జీవనాధారం. అలాంటి ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరు.

సూర్య
విజయవాడ
శనివారం
5 జూలై 2025


# సంపాదకీయం

editpage@suryaa.com

## ఘనాలో ఘనంగా భారతదౌత్యం!

ప్రపంచ రాజకీయాలలో వేగంగా మారుతున్న పరిస్థితుల మధ్య, భారతదేశం తన అంతర్జాతీయ సంబంధాలను విస్తృతం చేసుకుంటూ, అభివృద్ధి చెందుతున్న ఖండాల వైపు దృష్టిసారిస్తోంది. ముఖ్యంగా ఆఫ్రికా ఖండంపై భారతదేశం చూపిస్తున్న ప్రాధాన్యత, ఆ ఖండంలోని దేశాలతో మైత్రీ సంబంధాలను బలోపేతం చేయడం దిశగా కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ఘనా దేశానికి వెళ్లిన విషయం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపు ముప్పై సంవత్సరాల తరువాత భారత ప్రధానమంత్రి ఘనా అడుగుపెట్టడం ఇదే ప్రథమం కావడం విశేషం. నరేంద్ర మోదీ తన పదవీ కాలంలో "విశ్వాసయోగ్య భాగస్వామిత్వం" అనే ధోరణితో ప్రపంచ దేశాలతో సంబంధాలను బలపరిచేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన విదేశాంగ విధానం కేవలం పెద్ద దేశాల మధ్య సంబంధాలకు పరిమితమవకుండా, అభివృద్ధి చెందుతున్న దేశాలతో కూడా వాణిజ్య, సాంకేతిక, విద్య, ఆరోగ్య, సంస్కృతి రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ముందుకుపోతున్నది. ఘనా పర్యటన కూడా ఆ దిశలోనే మరో అడుగు.

భారతదేశానికి ఆఫ్రికా ఖండంతో చారిత్రక, సాంస్కృతిక, వాణిజ్య సంబంధాలు ఉన్నప్పటికీ, గత కొన్ని దశాబ్దాల్లో పెద్దగా గణనీయమైన పురోగతి కనిపించలేదు. ముఖ్యంగా చిన్న దేశాలతో సంబంధాలు అధిక స్థాయిలో వృద్ధి చెందలేదు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత, ఆయన తీసుకున్న విదేశాంగ దృక్పథం లో "న్యూలుక్ అఫ్రికా పాలసీ" కీలకంగా మారింది. ఈ విధానం కింద ప్రతి దేశాన్ని ప్రత్యేకంగా విశ్లేషిస్తూ, ఆయా దేశాల అవసరాలను గుర్తించి, ద్వైపాక్షికంగా అభివృద్ధి చేసుకునే దిశగా భారత్ అడుగులు వేస్తోంది.

ఘనా పర్యటన కూడా ఈ దృక్పథంలో భాగంగానే నిర్వహించబడింది. ప్రధానమంత్రి మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత, ఇప్పటికే ఆఫ్రికాలోని పలు దేశాలకు భారత్ నుండి ఉన్నత స్థాయి ప్రతినిధులను పంపిస్తున్నారు. కానీ ప్రధానమంత్రి స్థాయిలో ఘనా పర్యటన జరగడం ఎంతో ప్రాధాన్యత కలిగిన విషయం.

ఘనా దేశానికి చేరుకున్న మోదీకి ఘన స్వాగతం లభించింది. 'హరే రామ, హరే కృష్ణ' అనే నినాదాలతో ఘనా ప్రజలు స్వాగతం పలికారు. భారత సాంస్కృతిక ప్రభావం ఆఫ్రికాలో ఎంత విస్తరించిందనే దానికి ఇది నిదర్శనం. ప్రధానమంత్రి మోదీ ఆఫ్రికా దేశాలతో ఉన్న చారిత్రక సంబంధాలను గుర్తుచేసుకుంటూ, ఘూనాతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత గాఢం చేయాలన్న సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

ఘనా పర్యటనలో ప్రధానంగా వాణిజ్యం, విద్య, ఆరోగ్య, ఇంధన రంగాల్లో సహకారం పెంపుదలపై దృష్టి సారించారు. ప్రస్తుతం భారత్, ఘనా మధ్య ఏడాదికి సుమారు 2.7 బిలియన్ డాలర్ల వరకూ వాణిజ్యం జరుగుతోంది. దీనిని రాబోయే సంవత్సరాల్లో రెట్టింపు చేయడమే లక్ష్యంగా నిర్ణయించారు. ముఖ్యంగా ఔషధ తయారీ, ఐటీ, మెడికల్ టూరిజం, వ్యవసాయ సాంకేతికత రంగాల్లో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయనున్నారు. ఘనా రాయితీ ధరలకు భారతీయ ఔషధాలు, ఆరోగ్య పరికరాలు అందించే విషయాన్ని ప్రధాని స్పష్టం చేశారు. ఇది అక్కడి సామాన్య ప్రజలకు చౌకగా వైద్య సేవలు లభించేలా చేస్తుంది. దీనివల్ల భారత్‌కు ఆర్థిక లాభాలు మాత్రమే కాకుండా, మానవతా దృష్టికోణంలో గుర్తింపు కూడా పెరుగుతుంది.

ఘనా పశ్చిమ ఆఫ్రికాలో ఉన్న ఓ కీలక దేశం. ఇది ఆఫ్రికా ఖండంలోని అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటి. సహజ వనరులలో విస్తారంగా నిక్షిప్తాలు ఉండడంతో పాటు, వ్యవసాయం, ఐటీ, సేవల రంగాల్లో వేగంగా ఎదుగుతోంది. ముఖ్యంగా గోల్డ్, కోకో, బాక్సైట్, మాంగనీస్ వంటి ఖనిజాలలో ఘనా ప్రసిద్ధి చెందింది. భారతదేశానికి ఇవి ఎంతో అవసరమైన వనరులు. . ఈ వనరుల ను భారత కంపెనీలు ఉపయోగించుకునే అవకాశం ఎక్కువగా ఉందని మోదీ స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన ఒప్పందాలపై చర్చలు సాగాయి. ఘనా ప్రభుత్వంతో కలిసి భారత ప్రభుత్వం భారతీయ ఇన్వెస్టర్ల కోసం ప్రత్యేక పారిశ్రామిక మండలులను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. ఇది ద్వైపాక్షిక పెట్టుబడులను పెంచడంలో కీలకపాత్ర పోషించనుంది. భారత్‌కు అవసరమైన నికెల్, కోబాల్ట్ వంటి ఖనిజాలు అక్కడి నుంచి దిగుమతి చేసుకునే మార్గం వీలవుతుంది.

ఈ నేపథ్యంలో ద్వైపాక్షిక సంబంధాలు పెంపుదల భారత్‌కు వ్యూహాత్మక ప్రయోజనాలను కలిగించబోతున్నాయి. అంతేకాక, ఘనాలో స్థిరపడిన భారతీయులు, అక్కడి భారతీయ వ్యాపార సముదాయాలు కూడా సంబంధాల బలపడటానికి అనుకూలంగా ఉన్నాయి. గుజరాత్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చినవారు అక్కడ వ్యాపార రంగంలో ఉన్నారు. వీరి సాయంతో రెండు దేశాల మధ్య ప్రజా స్థాయి అనుబంధం పెరిగే అవకాశముంది.

ప్రస్తుతం భారత్, ఘనా మధ్య వాణిజ్యం సుమారు 2.7 బిలియన్ డాలర్ల స్థాయిలో కొనసాగుతోంది. ఇందులో ముఖ్యంగా భారతదేశం నుంచి ఔషధాలు, ఇంజనీరింగ్ ఉత్పత్తులు, ఆటోమొబైల్ విడిభాగాలు, గృహోపకరణాలు, వ్యవసాయ యంత్రాలు ఘనాకు ఎగుమతి అవుతున్నాయి. అదే సమయంలో ఘనా నుంచి భారత్‌కు గోల్డ్, కోకో, తాయిలాలు, ఇతర ఖనిజాలు దిగుమతి అవుతున్నాయి. ఈ వాణిజ్యాన్ని రెట్టింపు చేయడానికి ప్రధాని మోదీ నిర్ణయాలు తీసుకున్నారు.

ఘనా ప్రభుత్వంతో కలిసి, భారత పెట్టుబడిదారులకు అనుకూలమైన పారిశ్రామిక విధానాలు రూపొందించేందుకు చర్చలు జరిపారు. ప్రత్యేకంగా ఫార్మా, ఐటీ, మానవ వనరుల రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించనున్నారు. దీనివల్ల రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలకు లాభాలు కలగనున్నాయి.

విద్యా రంగంలో కూడా భారత్ – ఘనా మధ్య సంబంధాలు బలపడుతున్నాయి. ఇప్పటికే వేలాది మంది ఘనా విద్యార్థులు భారతదేశంలో వివిధ యూనివర్సిటీల్లో చదువుతున్నారు. దీన్ని మరింత ప్రోత్సహించేందుకు స్కాలర్‌షిప్‌లు, విద్యా మార్పిడి కార్యక్రమాలను ప్రధానమంత్రి ప్రకటించారు. అలాగే భారతీయ వైద్య సాంకేతికతను అక్కడికి తీసుకెళ్లే విధంగా హెల్త్ కేర్ హబ్‌లను ఏర్పరచేందుకు కృషి జరుగుతోంది.

నరేంద్ర మోదీ ఈ పర్యటన ద్వారా భారతదేశం ఆఫ్రికా ఖండాన్ని ఏకరీతిగా కాకుండా, అక్కడి ప్రతి దేశాన్ని ప్రత్యేకంగా చూడాలన్న ధోరణిని చాటిచెప్పారు. ఇది గత ప్రభుత్వాల ధోరణికి భిన్నంగా ఉంది. ప్రత్యేకించి చిన్న దేశాలైన ఘనా వంటి దేశాలతో కూడా సమానంగా సంబంధాలు పెంచడం ద్వారా భారత్‌కు మల్టీలాటరల్ వేదికలపై మద్దతు పెరగనుంది.

ఘనా పర్యటనలో భారత్–ఆఫ్రికా సంబంధాల చారిత్రక నేపథ్యం కూడా ప్రధానమంత్రి గుర్తు చేశారు. మహాత్మా గాంధీ కాలం నాటినుంచి ఆఫ్రికాలో భారతీయులు స్థిరపడి ఉన్నారు. ఘనాలోని గుజరాతీ వ్యాపార వర్గాలు, విద్యా సంస్థలు ఇప్పటికీ ప్రసిద్ధిగా ఉన్నాయి. వీటి ద్వారా భారత్ ఆఫ్రికా మధ్య ఉన్న ప్రజా స్థాయిలోని బంధం బలపడుతోంది. మోదీ పర్యటన ద్వారా కేవలం ద్వైపాక్షిక సంబంధాలు మాత్రమే కాకుండా, అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలపై ప్రపంచ వేదికలపై భారత్ గళం వినిపించే అవకాశాలు పెరిగాయి.

మరోవైపు, చైనా ఇప్పటికే ఆఫ్రికా ఖండంలో తన ప్రభావాన్ని పెంచడానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టింది. ఈ నేపథ్యంలో భారత్ కూడా పోటీగా అడుగులు వేయడం అనివార్యం. మోదీ ఘనా పర్యటన ఆ దిశగా వ్యూహాత్మక ప్రాధాన్యతను కలిగి ఉంది.

మొత్తంగా ఈ పర్యటన ద్వారా భారత్‌కు గణనీయమైన వాణిజ్య, పెట్టుబడి అవకాశాలు అందుబాటులోకి రాబోతున్నాయి. అదే సమయంలో భారత సాఫ్ట్ పవర్ ను ప్రదర్శించే మాతృకగా మారింది. దేశ ప్రయోజనాల పరిరక్షణలో భాగంగా, చిన్న దేశాలతో కూడిన సంబంధాలను మెరుగుపరచడం ద్వారా భారత్ ప్రపంచంలో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటుంది.

ఈ సందర్భంగా మోదీ చేసిన ప్రసంగంలో సారాంశంగా "భారత్ న్యాయంగా అభివృద్ధి చెందుతూ, మిగతా అభివృద్ధి చెందుతున్న దేశాలకు చేయూతనిస్తుంది" అనే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిలో భారత్ అనుసరిస్తున్న బహుపాక్షిక విధానాన్ని మోదీ ఈ పర్యటన ద్వారా ప్రతిపాదించారు.

ఈ క్రమంలో, భారత్ – ఘనా ద్వైపాక్షిక సంబంధాలు రాబోయే రోజుల్లో మరింత దృఢంగా మారతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వాణిజ్యం, విద్య, ఆరోగ్యం, ఖనిజ వనరులు వంటి రంగాల్లో భాగస్వామ్యంతో పాటు, సంస్కృతీ పరంగా కూడా బంధాలు బలపడతాయి. దీనివల్ల భారత్‌కు ఆర్థిక ప్రయోజనాలు మాత్రమే కాకుండా, జాతీయ భద్రత, ప్రాంతీయ ప్రభావాన్ని పెంచుకునే అవకాశం ఏర్పడుతుంది.

ఈ పర్యటన ద్వారా నరేంద్ర మోదీ మరోసారి తన అంతర్జాతీయ దౌత్యవేత్తగా ఉన్న ప్రతిభను చాటుకున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలను సమానంగా చూడాలని, వాటి అవసరాలను గుర్తించాలనే దృక్పథం అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు మరింత గుర్తింపు తీసుకువస్తుంది.

# పాక్ ఉగ్రకుట్రలకు బలమైన బదులివ్వబోతున్న భారత్!



- పాక్ కుట్రలకు గట్టి బదులు!
- శత్రుదేశంలోనే దాడులు సిద్ధం!
- పాక్ డ్రోన్ల పాపాలు బయటపడుతున్నాయి!
- ఉగ్ర ముసుగులు ఛేదనలో భారత్ ముందుంటుంది!
- అంతర్జాతీయ వేదికలపై పాక్ బహిరంగం!

తేజస్వి
హైదరాబాద్

భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి అనేక సవాళ్లను ఎదుర్కొంది. వాటిలో అత్యంత తీవ్రమైనదిగా పాకిస్తాన్ ఆధారిత ఉగ్రవాద ముప్పు నిలుస్తుంది. ఈ ముప్పు కేవలం సరిహద్దులకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా ప్రతి గృహంలోనే భయానక మబ్బుగా కమ్ముకున్నది. పాకిస్తాన్ తన భూభాగంలో ఉగ్రశిబిరాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా భారతదేశంలో అస్థిరతను సృష్టించడం, హింసను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఆపరేషన్ సింధూర్ తర్వాత కూడా పాకిస్థాన్ తన మూల స్వభావాన్ని మార్చుకోలేదు. అంతర్జాతీయ వేదికలపై ఒకవైపు సంస్కారపూర్వకంగా మాట్లాడుతున్నట్టు నటిస్తూ, మరోవైపు భారత్‌పై కుట్రలు కొనసాగిస్తోంది. పాక్ ప్రభుత్వం నేరుగా లేదా పరోక్షంగా తన దేశంలోని ఉగ్రవాద శిబిరాలను ప్రోత్సహిస్తూ, భారత్‌లో విధ్వంసానికి దారి తీసే కార్యక్రమాలను మళ్లీ ముమ్మరం చేస్తోంది.

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పి ఓ కె), బలూచిస్తాన్, ఖైబర్–పక్తూన్‌ఖ్వా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఉగ్రవాద శిక్షణ శిబిరాలు కొనసాగుతున్నాయి. ఈ శిబిరాల్లో లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్, టీఈహెచ్ఎం వంటి తీవ్రవాద సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ప్రత్యేకించి, కశ్మీర్ లోని పరిస్థితిని అస్థిరత వైపు నెట్టేందుకు ఈ శిబిరాలు పని చేస్తున్నాయి.

ఈ శిబిరాలలో యువతను మోసం చేసి, భారత్ పై విద్వేషాన్ని నాటిపోస్తున్నారు. ఆయుధ శిక్షణ, పేలుళ్లకు ఉపయోగించే పరికరాలు, ఫేక్ డాక్యుమెంట్లు, సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్నాయి. అంతేకాదు, డ్రోన్ ద్వారా ఆయుధాలు పంపడం, హవాలా ద్వారా నిధులు సమీకరించడం వంటి మార్గాల ద్వారా ఉగ్రవాదాన్ని కొనసాగిస్తున్నారు.

**భారత్ ముందస్తు చర్యలు – వ్యతిరేక ఉగ్రవాద విధానం:**

భారత్ ఉగ్రవాదాన్ని ఖండించడంలో ద్విముఖ వ్యూహాన్ని అనుసరిస్తోంది. ఒకవైపు అంతర్గత భద్రతను బలోపేతం చేస్తూనే, మరోవైపు సరిహద్దుల్లో పటిష్టమైన నిఘా పెంచింది. భారత రక్షణశాఖ, ఇంటెలిజెన్స్ విభాగాలు పాక్ ఉగ్రశిబిరాలపై నిరంతరం గమనిక ఉంచుతున్నాయి.

**ప్రస్తుతం భారత్ తీసుకుంటున్న ముఖ్యమైన చర్యలు ఇలా ఉన్నాయి:**

సరిహద్దు భద్రతను కఠినతరం చేయడం: భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఎన్ఎస్‌జీ దళాలు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉన్నారు. ప్రత్యేకించి ఎల్ ఓ సి వద్ద ఫెన్సింగ్, ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థలు మరింత అధునీకరించబడ్డాయి.

ఉగ్రవాద శిబిరాలపై ముందస్తు దాడులు: అవసరమైతే సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ ద్వారా ఉగ్రశిబిరాలను నాశనం చేస్తారు. బాలాకోట్ దాడి, ఆపరేషన్ సింధూర్ ఉదాహరణలు.

సైబర్ నిఘా పెంపు:

ఉగ్రవాద సంబంధిత ఆన్‌లైన్ కమ్యూనికేషన్, ఫండింగ్ ఛానెళ్లను ట్రాక్ చేయడం కోసం భారత్ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసింది.

అంతర్జాతీయ మద్దతు పెంపు: పాకిస్థాన్‌ను ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశంగా ప్రపంచానికి బహిర్గతం చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఎఫ్ ఏ టి ఎఫ్ ద్వారా పాక్‌పై ఆర్థిక ఆంక్షలు పెట్టించేందుకు భారత్ కృషి చేస్తోంది.

**ఉగ్రవాద నిధులపై దాడులు:**

హవాలా ద్వారా వచ్చే నిధులపై కఠిన నిఘా వేసి, ఆర్థిక మద్దతును అడ్డుకుంటున్నారు. రాజకీయ, సైనిక ఒత్తిడి: పాకిస్థాన్‌పై రాజనీతిక ఒత్తిడి పెంచుతూ, జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై పాక్‌ను ఒంటరిగా చేయడం.

**రక్షణ మంత్రిత్వశాఖ వ్యాఖ్యలు:**

భారత రక్షణ మంత్రి స్పష్టంగా పేర్కొన్నారు – "దేశ భద్రత విషయంలో మేము ఒక్క అడుగు వెనక్కి వేయము. ఉగ్రవాద శిబిరాలపై ముందస్తు చర్యలు తీసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉంది. అవసరమైతే శత్రుదేశంలోనూ దాడులు చేస్తాం. దేశ సార్వభౌమతను కాపాడటమే మా కర్తవ్యం."

భారతదేశం ఈ పరిస్థితిని తేలిగ్గా తీసుకోవడం లేదు. గతంలో కంటే ఎక్కువగా దేశ భద్రతా వ్యవస్థను బలోపేతం చేసింది. సరిహద్దుల్లో ఎలక్ట్రానిక్ సెన్సర్లు, రాడార్లు, అధునాతన కెమెరాలు వంటి ఆధునిక పరికరాలను అమలు చేయడంతో పాటు, బీఎస్ఎఫ్, ఆర్మీ, ఎన్ఎస్‌జీ దళాలకు సరికొత్త శిక్షణ ఇచ్చింది. చొరబాటు ప్రయత్నాలు జరిగిన ప్రతిసారి భారత సైన్యం దృఢంగా ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ తరువాత భారత్ యొక్క ధైర్యసాహసాలు ప్రపంచానికి స్పష్టంగా చూపించబడ్డాయి.

పాకిస్థాన్ కుట్రలు ఆపకుండా కొనసాగుతున్నాయని భారత రక్షణ మంత్రి ఇటీవల గట్టి హెచ్చరికలు చేశారు. శత్రు దేశంలోనే దాడులు చేయగల సత్తా మనకు ఉందని ఆయన స్పష్టం చేశారు. భారత్ తీసుకుంటున్న వ్యతిరేక ఉగ్రవాద విధానంలో ముందస్తు నిఘా, సమాచార సేకరణ, ఇంటెలిజెన్స్ విభాగాల సమన్వయం కీలక భాగంగా నిలుస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఉగ్రవాద సంబంధిత ఆన్‌లైన్ చర్చల ట్రాక్, డేటా అనలిసిస్, ఫేక్ అకౌంట్ల మూలాలు గుర్తించడం వంటి అంశాల్లో భారత్ ప్రగతిని సాధించింది. అంతర్జాతీయంగా కూడా భారత్ పాకిస్థాన్ కుట్రలను బహిర్గతం చేయడంలో విజయవంతమైంది. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ ఏ టి ఎఫ్ ) ద్వారా పాకిస్థాన్‌ను గ్రే లిస్ట్‌లో ఉంచేలా ఒత్తిడి తెచ్చింది.

దీనివల్ల ఆ దేశ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. అయినప్పటికీ పాకిస్థాన్ తన ఉగ్రవాద మద్దతును ఆపడం లేదు. అలా కాకుండా కొత్తగా డ్రోన్ ద్వారా ఆయుధాలు పంపించేందుకు పావురపు పద్ధతిని కూడా వాడుతోంది. ఇటీవల పంజాబ్, జమ్మూ కశ్మీర్ సరిహద్దుల్లో భారీ సంఖ్యలో డ్రోన్‌లు గుర్తించబడ్డాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని భారత్ యాంటీ డ్రోన్ సిస్టమ్‌లను అమలు చేసింది. పాకిస్థాన్ ఆర్థికంగా దివాలా స్థితికి చేరినా, ఉగ్రవాదానికి మద్దతు మాత్రం తగ్గడం లేదు. అక్కడి మిలటరీ, ఐఎస్ఐ నేరుగా ఉగ్రవాద గుంపులకు శిక్షణ, ఆయుధాలు, డబ్బు అందిస్తోంది.

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంట గుట్టుచప్పుడు కాకుండా శిబిరాలు మారుస్తున్నారు. భారత్ ఈ విషయాన్ని ముందే తెలుసుకొని, అధునాతన ఉపగ్రహ నిఘా ద్వారా ప్రతి కదలికను గమనిస్తోంది.

భారతదేశం ఒక్కసారి కాదు, ఎన్నోసార్లు పాక్ కుట్రలను ధీటుగా ఎదుర్కొని తన శక్తిని ప్రపంచానికి నిరూపించింది. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద దాడులు జరిగిన ప్రతిసారి భారత్ తగిన పాఠం చెప్పిన చరిత్రను నెచ్చెలుగా చెప్పుకోవచ్చు.

కార్గిల్ యుద్ధం సమయంలో పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలోకి దూరంగా చొరబడిన పాక్ సైనికులను, ఉగ్రవాద గుంపులను భారత సైన్యం తిరిగి వెనక్కి తోసింది. 'ఆపరేషన్ విజయ్' ద్వారా కేవలం సరిహద్దులో మాత్రమే కాకుండా , అంతర్జాతీయంగా కూడా పాక్ కుట్రలను ప్రపంచానికి వెల్లడించింది.

2001 లో పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్, పాక్ సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆ సమయంలో 'ఓపరేషన్ పరివర్తన్' చేపట్టి భారత భద్రతా బలగాలు దేశమంతటా నిఘా పెంచాయి, ఉగ్రవాద కూటములను తొలగించాయి. 2008 ముంబయి బాంబు దాడులు భారత్ చరిత్రలో మరువలేని నల్లటి అధ్యాయం.

పాక్‌కు చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాదులు చేపట్టిన ఈ దారుణానికి భారత్ అంతర్జాతీయంగా పాక్‌ను పీకే బహిరంగం చేసింది. అమెరికా సహా అనేక దేశాలను ఒప్పించి, పాక్ పై తీవ్ర ఒత్తిడి తెచ్చింది.

అప్పటి నుండి భారత ప్రభుత్వం విదేశాల్లో ఉన్న పాక్ మద్దతుదారుల ఆర్థిక మూలాలను ఎండగట్టే చర్యలకు దిగి, ఉగ్రవాద శిబిరాలపై నిరంతర నిఘా పెట్టింది.

2016 లో యూరి ఉగ్రదాడి తర్వాత భారత్ సర్జికల్ స్ట్రైక్‌లకు తెరలేపింది. మొదటిసారిగా సరిహద్దు దాటి పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ దాడితో పాక్‌లో పెల్లుబికిన ఉగ్రవాద ముఠాలకు తీవ్రమైన గుణపాఠం చెబుతూ, భారత్ సైనిక శక్తిని నిరూపించింది. 2019 ఫిబ్రవరిలో పుల్వామా ఉగ్రదాడిలో 40 మంది జవాన్లు వీరమరణం చెందిన నేపథ్యంలో భారత్ మరింత దూకుడుగా ముందుకొచ్చింది. బాలాకోట్‌లో ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు నిర్వహించి, శత్రు దేశానికి స్పష్టమైన హెచ్చరిక ఇచ్చింది.

ఆపరేషన్ సింధూర్ ఈ వ్యవహార శ్రేణిలో మరొక శక్తివంతమైన ఉదాహరణ. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం ధాటిగా దాడులు చేసి, శత్రు దేశానికి మరోసారి గుణపాఠం చెప్పింది. అయినప్పటికీ పాక్ కుట్రలు ఆగడం లేదు. తమ వైఫల్యాన్ని దాచేందుకు, అంతర్గత రాజకీయ అస్థిరతల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు పాక్ మళ్లీ మళ్లీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది.

భారత్ మాత్రం ఒక్క క్షణం కూడా వదిలిపెట్టడం లేదు. సరిహద్దుల్లో అధునాతన నిఘా వ్యవస్థలు, సైనిక బలగాల శక్తిని పెంచడం, సైబర్ భద్రతను బలోపేతం చేయడం ద్వారా దేశాన్ని దృఢంగా కాపాడుతోంది. అంతర్జాతీయంగా పాక్ మద్దతుదారులను ఒంటరిగా చేసి, ఆర్థికంగా బలహీనపరిచే ప్రయత్నాలు కొనసాగిస్తోంది.

ఈ క్రమంలో దేశ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత ఎంతో ఉంది. ఉగ్రవాద దాడులు జరిగే అవకాశం ఉన్న పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, శక్తివంతమైన సామగ్రిని గమనించిన వెంటనే భద్రతా విభాగాలకు సమాచారం ఇవ్వాలి. సైబర్ ప్రపంచంలోనూ ఉగ్రవాద భావజాలాన్ని ప్రోత్సహించే సోషల్ మీడియా ప్రచారాలను అడ్డుకోవాలి.

మొత్తానికి, పాకిస్థాన్ కుట్రలు ఎన్ని చేసినా భారత్ తలవంచదు. అవసరమైతే మరోసారి సర్జికల్ స్ట్రైక్‌లు, గగన దాడులు చేస్తూ శత్రువుల కుట్రలను నాశనం చేస్తుంది. భారత్‌కి ఉన్న సైనిక, సాంకేతిక, రాజకీయ శక్తిని ఉపయోగించి, దేశ సార్వభౌమతను, ప్రజల భద్రతను కాపాడటంలో ఏ మాత్రం వెనుకడుగు వేయదు. అంతరిక్షం నుంచి సరిహద్దు వరకూ, సైనిక శక్తి నుంచి దౌత్య శక్తి వరకూ అన్నిదిశలలో భారత్ ముందున్న యుద్ధ సన్నాహాలను మరింతగా పెంచుతోంది.

ఈ నేపథ్యంలో భారత రక్షణ దళాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. దేశ సైనిక దళాలకు అత్యాధునిక ఆయుధాలు, సాంకేతిక సామర్థ్యం పెంచే దిశగా కేంద్రం మరిన్ని బడ్జెట్ కేటాయింపులు చేసింది. అంతర్జాతీయంగా భారత్, అమెరికా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ లాంటి దేశాలతో రక్షణ ఒప్పందాలు కుదుర్చుకొని, సాంకేతిక సహకారం పొందుతోంది. ప్రత్యేకించి సైబర్ సెక్యూరిటీ, డ్రోన్ టెక్నాలజీ, ఇంటెలిజెన్స్ పరికరాల విషయంలో భారత్ భారీగా ముందుకు వెళ్తోంది.

ఇంతటి పరిస్థితుల్లో భారత ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉగ్రవాద భావజాలాన్ని ప్రోత్సహించే సోషల్ మీడియా ప్రచారాలను అడ్డుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులను వెంటనే భద్రతా సంస్థలకు సమాచారం అందించాలి. దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి.

పాకిస్థాన్ కుట్రలు ఇంకా కొనసాగుతున్నా, భారతదేశం తన శక్తిని, సామర్థ్యాన్ని నిరూపించుకుంటూనే ఉంది. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా నాశనం చేయడమే లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోంది. అవసరమైతే మరోసారి సర్జికల్ స్ట్రైక్స్, గగన దాడులతో పాక్‌ను గుణపాఠం చెప్పడానికి భారత్ సిద్ధంగా ఉంది. దేశ ప్రజలు విశ్వాసంతో ముందుకు సాగాలి.

ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టే వరకు భారత్ పోరాటం ఆగదు. దేశం శాంతి, స్థిరత్వం, అభివృద్ధి దిశగా ముందుకెళ్లేందుకు ఇదే మార్గం. భారత భద్రతా దళాల ధైర్యసాహసాన్ని, ప్రజల ఐక్యతను ఆధారంగా చేసుకొని, భారత్ మరోసారి ప్రపంచానికి స్పష్టంగా చూపిస్తుంది ం ఉగ్రవాదానికి దేశంలో చోటుండదని.

# యుద్ధంతో దేశాలు ఏం సాధించాయి?



- ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం ముగిసేది ఎన్నటికి
- అమెరికా అధ్యక్షుడి 'ట్రూత్' మెస్సేజ్ నెమ్మదించిన తీరు
- అయినా ఎక్కడా ఆగని ఉల్లంఘనలు
- ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్వీర్యం చేసామని ఒకరి ప్రకటనలు
- ఇరాన్ కు థాంక్యూ చెబుతూనే.. యుద్ధ విరమణకు వెనకడుగులు

- మహమ్మద్ ఆరిఫ్
7013147990

పన్నెండు రోజులుగా కొనసాగిన ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం అమెరికా అధ్యక్షుడి 'ట్రూత్' మెస్సేజ్ తర్వాత నెమ్మదించింది. కొన్ని ఉల్లంఘనలు జరిగినా.. 2025 జూన్ 24 నుంచి సీజ్ ఫైర్ అమలులోకి వచ్చింది. అప్పుడు ఇరాన్ లో అణు స్థావరాల ధ్వంసం తనకు దక్కిన గౌరవంగా ట్రంప్ ప్రకటించుకున్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్వీర్యం చేశామని, బాలిస్టిస్ మిసైల్ సామర్థ్యాన్ని ధ్వంసం చేశామని, సైనిక నాయకత్వానికి తీవ్ర నష్టం కలిగించామని, ఇది తమ విజయమని ఇజ్రాయెల్ ప్రకటించింది. గట్టిగా పోరాడడం వల్లే ఇజ్రాయెల్, అమెరికా దిగివచ్చాయని, సీజ్ ఫైర్ కోసం అమెరికా తమను బతిమాలిందని ఇరాన్ చెప్పింది. పన్నెండు రోజుల యుద్ధానికి విరామమిచ్చి.. ఒక వారం గడిచినా.. యుద్ధంలో ఎవరు ఏం సాధించారో గొప్పలు చెప్పుకోవడం తప్ప.. ఇప్పటికీ దేనిపైనా స్పష్టత లేకుండాపోయింది.

భయమా? సహనమా!?

ఇజ్రాయెల్–ఇరాన్ వార్ మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందేమోననే ఆందోళనలు విశ్వవ్యాప్తంగా నెలకొనగా.. ట్రంప్ ప్రకటన తర్వాత ఒకటే సారి సీజ్ ఫైర్ నిర్ణయం జరిగింది. అయితే ఇందులో ఇరాన్, అమెరికా చాకచక్యంగా వ్యవహరించినట్టు అర్థమవుతున్నది. బంకర్ బస్టర్ బాంబులతో తమ అణుస్థావరాలపై దాడికి ప్రతిఘటనగా ఖతర్ లోని అల్ ఉదెద్ ఎయిర్ బేస్ పై దాడి చేసినట్టు ఇరాన్ ప్రకటించింది. అయితే దీనికి సంబంధించి ఖతార్, అమెరికాలకు ముందస్తు సమాచారమివ్వడంతో ఆ దేశాలు అప్రమత్తమై నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నాయి. ఆ తర్వాత ట్రంప్ ఇరాన్ కు థాంక్యూ చెబుతూనే.. యుద్ధ విరమణకు ప్రయత్నాలు చేశారు. ఖతర్ సహకారంతో ఇరాన్ సీజ్ ఫైర్ కు అంగీకరించేలా చేయగలిగారు. అయితే యుద్ధం వల్ల రోజుకు రూ. వేల కోట్లు ఖర్చు అవుతుండడం, ఆయుధ నిల్వలు తగ్గిపోతుండడం, అంతర్జాతీయఒత్తిడి కారణంగా ఇరాన్, ఇజ్రాయెల్ లు సీజ్ ఫైర్ కు ఒప్పుకున్నట్లు తెలుస్తున్నది.

**ట్రంప్ వెనకడుగు అందుకేనా?**

నోబెల్ శాంతిబహుమతి కావాలని ట్రంప్ బలంగా కోరుకుంటున్నారు. ఇందుకోసం ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధ విరమణను ప్రయత్నించి విఫలమయ్యారు. భారత్–పాకిస్తాన్ యుద్ధం తనవల్లే ఆగిందని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇప్పుడు ఇరాన్ %-%ఇజ్రాయెల్ యుద్ధాన్ని తానే ఆపినట్లు కనిపిస్తే.. నోబెల్ శాంతి బహుమతి తనకు వచ్చే అవకాశముందని భావించే ట్రంప్.. ఖతర్ లోని అమెరికాకు చెందిన అల్ ఉదేద్ ఎయిర్ బేస్‌పై దాడి జరిగినా స్పందించకుండా..

యుద్ధ విరమణ ప్రయత్నాలు చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా, ఇరాన్–ఇజ్రాయెల్ సీజ్ ఫైర్ కు, ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకున్నందుకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ఇప్పటికే జార్జియా రిపబ్లికన్ రిప్రజెంటేటివ్ బడ్డీ కార్టర్ ట్రంప్ పేరును నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదించారు. అంతేకాకుండా మిడిల్ ఈస్ట్ లో అమెరికా యుద్ధాలను గతంలో ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నష్టం చేయడమే తమ లక్ష్యమని, అది పూర్తయిందని ఇప్పటికే ట్రంప్ ప్రకటించడం గమనార్హం.

**ఇరాన్, ఇజ్రాయెల్ వాదనలు ఏమిటి?**

ఈ యుద్ధంలో తమది చారిత్రాత్మక విజయమని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ఇప్పటికే ప్రకటించారు, ఇరాన్ పరమాణు కార్యక్రమం, బాలిస్టిక్ మిస్సైల్ సామర్థ్యాలను గణనీయంగా నాశనం చేశామని ఇజ్రాయెల్ చెబుతున్నది. ఈ దాడులు ఇరాన్‌ను అణ్వాయుధ సామర్థ్యం నుండి సంవత్సరాల వెనక్కి నెట్టిందని వాదిస్తున్నది. 30 మంది ఇరాన్ ఉన్నతస్థాయి మిలటరీ నాయకులను, కీలక అణుశాస్త్రవేత్తలను మట్టుబెట్టామని చెబుతున్నది. అయితే తాము హతమార్చామని ఇజ్రాయెల్ చెబుతున్న ఇద్దరు కీలక వ్యక్తులు మళ్లీ ఇరాన్ లో ఓ కార్యక్రమంలో పాల్గొని కనిపించడం గమనార్హం. మరోవైపు ఈ యుద్ధంలో తామే విజయం సాధించామని ఇరాన్ ప్రకటించుకున్నది. దేశంలో పెద్ద ఎత్తున విజయోత్సవ సంబురాలు నిర్వహిస్తున్నది.

ఇరాన్ మిస్సైల్స్ ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ రక్షణ వ్యవస్థను చిన్నాభిన్నం చేశాయని, టెల్ అవీవ్, హైఫా వంటి నగరాల్లో భారీ నష్టాన్ని కలిగించాయని ఇరాన్ చెబుతున్నది. అంతేకాకుండా ప్రపంచానికి పెద్దన్నగా చెప్పుకునే అమెరికాకు సైతం భయపడలేదని, తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు అమెరికాకు సైతం జవాబు చెప్పామని, ఖతర్ లోని అమెరికా ఎయిర్ బేస్ పై దాడి చేశామని పేర్కొంటున్నది. తమ పరమాణు కార్యక్రమం కొనసాగుతుందని, ఐఏఈఏ ఒప్పందం నుంచి బయటకు వస్తున్నట్లు ఇరాన్ పేర్కొంటుండడం గమనార్హం. అయితే ఎవరి వాదనలు ఎలా ఉన్నా.. ఈ యుద్ధం మరింత పెరగకుండా మిడిల్ ఈస్ట్ లో శాంతి నెలకొనేలా చేయడం ప్రపంచ దేశాలను ఊపిరిపీల్చుకునేలా చేసింది. అయితే గాజాలోని పాలస్తీనా పౌరులపై ఇజ్రాయెల్ చేస్తున్న మారణకాండను ఆపేందుకు నోబెల్ శాంతి బహుమతికి ప్రయత్నిస్తున్న ట్రంప్ సహకరిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

# అమెరికా స్వేచ్ఛా గాలులు పీల్చిన వేళ



ఇంగ్లాండ్ పాలనలో ఉన్న అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రజలు చేపట్టిన అమెరికన్ విప్లవ పోరాటం ఫలితంగా 04 జూలై 1776న స్వాతంత్ర్య పొంది స్వేచ్ఛ వాయువులు పీల్చుకోవడం జరిగింది. ఈ మహాఘట్టాన్ని పురస్కరించుకొని 04/05 జూలై రోజున అమెరికాలోని 50 రాష్ట్రాలు సెలవు దినాన్ని పాటిస్తూ, 1812లో జరిగిన యుద్ధం అనంతరం "యూఎస్ ఇండిపెండెన్స్ డే" లేదా "అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం" ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. 1870 తర్వాత స్వాతంత్ర్య దినోత్సవం రోజున వేతనంతో కూడిన సెలవు దినం ప్రకటించబడింది. ఈ ఉత్సవాల్లో భాగంగా కవాతులు, వినోద కార్యక్రమాలు, సభలు, సమావేశాలు, క్రీడలు, కుటుంబ కలయికలు, బాణాసంచా వెలుగులు, విహార యాత్రలు లాంటి వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొంటారు. 1776కు పూర్వం అమెరికాకు చెందిన 13 కాలనీలు బ్రిటీష్‌కు చెందిన కింగ్ జార్జ్–3 చక్రవర్తి పాలనలో ఉండేవి. అమెరికన్ల స్వాతంత్ర్య పోరాట ఫలితంగా 02 జూలై 1776న స్వాతంత్ర్య ప్రకటన చేసినప్పటికీ 04 జూలైన మాత్రమే సంతకాలు చేయడంతో అదే రోజున అమెరికన్లు తమ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

యూఎస్ జాతి పిత 'జార్జ్ వాషింగ్టన్:

స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ చక్రవర్తి పాలనలో అమెరికన్లు దుర్భరమైన బానిస బతుకులు గడపడంతో జార్జ్ వాషింగ్టన్ నేతృత్వంలో పెద్ద ఎత్తున పోరాటాలు, ఉద్యమాలు జరగాలని చరిత్ర స్పష్టం చేస్తున్నది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత అమెరికన్లు తమదైన రాజ్యాంగంతో తొలి అధ్యక్షుడిగా 1789 - 97 మధ్య జార్జ్ వాషింగ్టన్ ఎంపిక కావడం, పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడంతో జార్జ్ వాషింగ్టన్‌ను "అమెరికా సంయుక్త రాష్ట్రాల జాతి పిత (ఫాదర్ ఆఫ్ యూఎస్)"గా గౌరవం ఇవ్వడం జరిగింది. తనకంటూ ఒక రాజ్యాంగం లేకుండానే 1776 నుంచి 1789 వరకు ఎనిమిది మంది అధ్యక్షులుగా సేవలు అందించినప్పటికీ 1987లో ఏర్పడిన అమెరికా రాజ్యాంగ రచన కమిటీకి జార్జ్ వాషింగ్టన్ చైర్మన్‌గా వ్యవహరించి ప్రధాన భూమిక నిర్వహించారు. స్వాతంత్ర్యం పొందిన అమెరికాకు 47వ అధ్యక్షుడిగా నేడు డొనాల్డ్ ట్రంప్ వివాదాస్పద రీతుల్లో సేవలు అందిస్తున్నారు. జార్జ్ వాషింగ్టన్ ప్రభుత్వం 1792లో వైట్ హౌజ్ నిర్మాణం ప్రారంభించగా 1800లో జాన్ ఆడమ్స్ అధ్యక్షుడి కాలంలో పూర్తి కావడం, పాలనకు అందుబాటులోకి రావడం జరిగింది.

249వ స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకుంటున్న అమెరికన్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



# సచివాలయం ముట్టడికి డీవైఎఫ్ఐ యత్నం

### నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని డిమాండ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతితో పాటు, జాబ్ క్యాలెండర్ అమలు చేయలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ విద్యార్థులు సెక్రటేరియట్ను ముట్టడించారు. సచివాలయం లోపలికి వెళ్లేందుకు యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థుల నిరసనతో స్థానికంగా ట్రాఫిక్కు అంతరాయం కలిగింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# వచ్చే పదేళ్లూ అధికారం మనదే

- జూబ్లీహిల్స్ ఎన్నికపై దృష్టి పెట్టాలి
- పార్టీ పదవులను క్యాజువల్గా తీసుకో వద్దు
- పదవులతోనే నేతలకు గుర్తింపు, గౌరవం
- రాజకీయాల్లో నేతల ఎదుగుదలకు ఇది చాలా ఉపయోగం
- రాబోయే రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయి
- పార్టీ నేతలు సమన్వయంతో పనిచేయాలి
- గాంధీభవన్లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో సీఎం రేవంత్రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో వచ్చే పదేళ్లూ అధికారం మనదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ నేతలు సమన్వయంతో పనిచేయాలని, జూబ్లీహిల్స్ ఎన్నికపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఉప ఎన్నికలో మూడు పార్టీలు కలిసి బరిలోకి దిగుతాయని చెప్పుకొచ్చారు. ఉప ఎన్నికను సమర్థవంతంగా ఎదుర్కొవాలని దిశానిర్దేశం చేశారు. శుక్రవారం గాంధీభవన్లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇన్చార్జ్ మంత్రులు ప్రతి అంశాన్నీ సీరియస్గా తీసుకోవాలని ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్గా ఉండాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ పదవులు వెంటనే భర్తీ చేయాలన్నారు. పార్టీ కమిటీల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్గా ఉండాలని హుకుం జారీ చేశారు. పార్టీ పదవులు భర్తీ చేయడంలో టీపీసీసీ చీఫ్ ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. లోకల్ బాడీ ఎన్నికల్లో నేషనల్ నరేటివ్ బిల్డప్ చేసుకోవాలని సూచించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చేందుకు సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు. దేశంలోనే అన్నిరాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఉద్ఘాటించారు. కేంద్రప్రభుత్వం మెడలు వంచి జనగణనలో కులగణన చేసేలా చేయడంలో మనం విజయం సాధించామని వ్యాఖ్యానించారు. విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనలో మనం చాలా విజయాలు సాధించామని చెప్పుకొచ్చారు. తాను టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 45 లక్షల మందితో క్రియాశీలక సభ్యత్వం చేయించానని గుర్తుచేశారు. యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, పార్టీ జిల్లా అధ్యక్షుల్లో చాలా మందికి మన ప్రభుత్వంలో పదవులు వరించాయని స్పష్టం చేశారు సీఎం రేవంత్రెడ్డి. పార్టీ పదవులను క్యాజువల్గా తీసుకోవద్దని సీఎం రేవంత్రెడ్డి సూచించారు. పార్టీ పదవులతోనే నేతలకు గుర్తింపు, గౌరవమని ఉద్ఘాటించారు. రాజకీయాల్లో నేతల ఎదుగుదలకు ఇది చాలా ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరుగబోతున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లు, జమిలి ఎన్నికలు ప్రభావితం చేయబోతున్నాయని చెప్పుకొచ్చారు. నూతన నాయకత్వానికి 2029 ఎన్నికలు వేదిక కావాలని సూచించారు. మీరు నాయకులుగా ఎదగాలంటే ఇప్పటి నుంచే కష్టపడాలని మార్గనిర్దేశం చేశారు. గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పర్యటించి సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్రెడ్డి.మన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సీఎం రేవంత్రెడ్డి సూచించారు. మనందరం కలిసికట్టుగా ఈరోజు నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని కష్టపడి మళ్లీ రెండోసారి కాంగ్రెస్ని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. తెలంగాణలో వచ్చే పదేళ్లు కాంగ్రెస్దే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలం ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అరుదైన ఘనత మల్లికార్జున ఖర్గేదని కొనియాడారు. ఖర్గేని నేతలు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. పార్టీ పదవితోనే అందరికీ గౌరవం, గుర్తింపు వస్తాయని సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు.

### లక్డీకాపూల్లో రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఖర్గే



తెలంగాణ బ్యూరోప్రతినిధి: నగరంలోని లక్డీకాపూల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని సీఎం రేవంత్రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. రోశయ్య జయంతి సందర్భంగా నేతలు నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్బాబు, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్కుమార్ గౌడ్, రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## విప్లవ జ్యోతి అల్లూరికి లోక్దళ్ ఘన నివాళి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః విప్లవ జ్యోతి అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలను జాతీయ లోక్దళ్(ఓం ప్రకాష్ చౌతాలా) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పుళ్లూరి వెంకట రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హిమాయత్ నగర్ పార్టీ కార్యాలయంలో అల్లూరి, స్వర్గీయ మాజీ సీఎం కొణిజేటి రోషయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లదొరలను తరిమికొట్టిన గొప్ప చరిత్ర అల్లూరి సీతారామ రాజుది అని కొనియాడారు. మన్యం ప్రజల కోసం ఒంటరిపోరాటం చేసి అమరుడైన అల్లూరి జీవితం అందరికి ఆదర్శం అని అన్నారు. అలాగే ఉమ్మడి ఏపీ దివంగత మాజీ సీఎం రోషయ్య పాలనలో తనదైన ముద్ర వేశాడని కొనియాడారు. క్రమశిక్షణకు మారుపేరు రోషయ్య అన్నారు.



# నెహ్రూ, ఇందిరా హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి

- 11 ఏళ్లలో మోదీ తెలంగాణ కు ఏం ఇచ్చారు
- తెలంగాణలో కులగణన.. దేశానికే రోల్ మోడల్
- రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేశారు
- హైదరాబాద్లో ఉన్న పెద్ద కంపెనీలన్నీ కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయి
- తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ప్రయాణం
- సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పంపిణి జరిగింది ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్వర్గీయ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. అలాగే దివంగత నేత ఇందిరా గాంధీ పేదల పక్షపాతిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపు. శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో సామాజిక న్యాయం సమరభేరి సభలో మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేశారని పేర్కొన్నారు. కార్యకర్తల కృషి వల్లే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని కొనియాడారు. ఇక, కేసీఆర్, బీజేపీ.. తెలంగాణలో కాంగ్రెస్ ను అడ్డుకున్నారు.. హైదరాబాద్ లో ఉన్న పెద్ద పరిశ్రమలను.. నరేంద్ర మోడీ తీసుకు రాలేదని సెటైర్లు వేశారు. హైదరాబాద్ లో ఉన్న పెద్ద పెద్ద కంపెనీలు అన్నీ కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయని గుర్తు చేశారు మల్లికార్జున ఖర్గే. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క సహా అందరూ కలిసికట్టుగా పని చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు.. తెలంగాణలో కులగణన.. దేశానికే రోల్ మోడల్ అని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు అమలయ్యే వరకు పోరాడుతూనే ఉంటామని ఆయన తేల్చి చెప్పారు. ప్రధాని మోడీ చెప్పేవి అన్నీ అబద్దాలే అని ఏఐసీసీ చీఫ్ ఖర్గే ఆరోపించారు. గత 11 సంవత్సరాలలో నరేంద్ర మోడీ తెలంగాణకు ఏం ఇచ్చారని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు 15 లక్షల రూపాయలతో పాటు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాడు.. ఆ తర్వాత హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ఏం చెబుతుందో అది చేసి చూపిస్తుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను.. బీజేపీ నాశనం చేసిందని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు.

## నిరుద్యోగుల అరెస్ట్ అప్రజాస్వామికం

### ఇది ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం మాజీ మంత్రి హరీష్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రభుత్వ ఉద్యోగాల కోసం హాలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియట్కు పిలుపు ఇచ్చిన విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని మాజీ మంత్రి హరీశ్రావు మండిపడ్డారు. ప్రభుత్వ నిరంకుశత్వానికి ఇది నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన వారందరినీ తక్షణమే విడుదల చేయాలని హరీశ్రావు డిమాండ్ చేశారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తామన్న హామీని వెంటనే నిలుపుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీశ్రావు పేర్కొన్నారు.

# ఇచ్చిన హామీని అమలు చేయమంటే అరెస్టులా..?

- ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని దోషిగా నిలబెడతాం
- నిరుద్యోగుల అరెస్టు అత్యంత దుర్మార్గం
- ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ మోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన ద్రోహంపై నిలదీసేందుకు వచ్చిన నిరుద్యోగులను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో సచివాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఊదరగొట్టిన సీఎం రేవంత్ రెడ్డికి నిరుద్యోగుల కష్టాలు కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ గాంధీని పిలిపించి మరీ నిరుద్యోగులతో చాయ్ పే చర్చ పెట్టిన రేవంత్కు గద్దెనెక్కిన తరువాత జాబ్ క్యాలెండర్ అసలు గుర్తే లేదా..? చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు తెలంగాణ వ్యాప్తంగా అనేక జిల్లాల్లో నిరుద్యోగులు హైదరాబాద్ రాకుండా ముందుగానే నిర్బంధించడమే దారుణమైతే, ఇవాళ సచివాలయానికి గోడు చెప్పుకునేందుకు వచ్చిన వారిని కూడా అరెస్టు చేయడం దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్ పేరిట ఢిల్లీ పెద్దలను పిలిపించి మరీ మోసం చేసిన రేవంత్ ఏడాదిన్నర కాలంలో పట్టుమని పదివేల ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వకపోవడం నిరుద్యోగులకు వెన్నుపోటు పొడవడమే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రక్రియ పూర్తి చేసిన 60 వేల ఉద్యోగాలకు అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇచ్చి చేతులు దులుపుకున్న చేతకాని ముఖ్యమంత్రిని నిరుద్యోగులు ఎప్పటికీ క్షమించరు. ఓవైపు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలు ఇంకెప్పుడు అని నిరుద్యోగులు ఎదురుచూస్తుంటే, మరోవైపు నిరుద్యోగులు నోటిఫికేషన్లే వద్దంటున్నారని బుకాయించడం కాంగ్రెస్ సర్కారు దిగజారుడుతనానికి నిదర్శనం అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మాటిచ్చి మోసం చేసిన ముఖ్యమంత్రికి నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయం. చలో సచివాలయం కార్యక్రమాన్ని చేపట్టిన నిరుద్యోగులను అక్రమంగా అరెస్టుచేసి వారి గొంతులు నొక్కలేరు. వెంటనే వారందరినీ బేషరతుగా విడుదల చేసి ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను ఇప్పటికైనా నిలబెట్టుకోవాలి. లేకపోతే రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించి రేవంత్ సర్కారు మెడలు వంచుతాం.. కాంగ్రెస్ సర్కారు చేసిన ద్రోహాన్ని గడపగడపకూ తీసుకెళ్లి ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని దోషిగా నిలబెడతాం అని కేటీఆర్ హెచ్చరించారు.

## యూడైస్ ఎన్రోల్మెంట్ను సమర్థవంతంగా చేపట్టాలి

- పదో తరగతి తర్వాత ఇంటర్ లేదా ఓకేషనల్ కోర్సుల్లో విద్యార్థులు తప్పనిసరిగా ప్రవేశం పొందేలే చూడాలి
- ఆగష్టు 7 నుంచి అక్షర ఆంధ్ర కార్యక్రమం (ప్రాజెక్ట్ అఆ) ప్రారంభం
- ఇంటర్ విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్



ఉండవల్లిః ఇంటర్ విద్యలో యూడైస్(యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేష్) ఎన్ రోల్ మెంట్ ను సమర్థవంతంగా చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యపై ఉండవల్లి నివాసంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో 5,00,965 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ.. పదో తరగతి పూర్తైన విద్యార్థులు ఇంటర్ లేదా వృత్తి విద్యా కోర్సుల్లో తప్పనిసరిగా ప్రవేశం పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ విద్యార్థి ఇంట్లో ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి ఎక్కడ ప్రవేశం పొందారో ట్రాక్ చేయాలని, పాఠశాల విద్యతోనూ సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో నిరక్షరాస్యులకు అక్షర ఆంధ్ర(ప్రాజెక్ట్ అఆ) కార్యక్రమం ఆగష్టు 7వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు అధికారులు వివరించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రతి ఏడాది ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలకు ఇబ్బందులు తలెత్తకుండా లాంగ్వేజ్ సబ్జెక్ట్ మార్కులను మిగతా సబ్జెక్టుల మార్కుల సగటుగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయరామరాజు, సమగ్రశిక్ష ఎస్పీడీ చబి.శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు వినియోగించుకోవాలి

- రైతులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచన
- గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో పథకానికి సంబంధించిన గోడ పత్రికను శుక్రవారం మంత్రి అచ్చెన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తుందని, తుఫాను, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల కారణం వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించేందుకు ఈ పంట బీమా పథకం ఉపయోగపడుతుందన్నారు. రైతుకు తలెత్తిన నష్టాన్ని అంచనా వేసి సాగు చేసిన రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తింపజేసి పరిహారం అందించనున్నట్టు తెలిపారు. ప్రధానంగా వరి.(ధాన్యం), మొక్క జొన్న (మక్కా), నువ్వులు, ప్రత్తి పంట రైతులకు లాభం చేకూరుతుందన్నారు. ఈ పథకం కింద రైతులకు సహజ ఉత్పత్తుల నుండి రక్షణ కల్పించేందుకు రైతులకు ఆర్థిక భరోసా అందివ్వనున్నట్లు తెలిపారు. రైతులు తక్కువ ప్రీమియం చెల్లించి అధిక భీమా రక్షణ పొందవచ్చునని సూచించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండించినా కొన్నిసార్లు వాతావరణంలో వచ్చే మార్పుల వల్లగాని, ప్రకృతి వైపరీత్యాల వల్లగాని పంటలు చేతికందని పరిస్థితి నెలకొంటోంది. ఇలాంటి సమయంలో పంటలకు బీమా ఉంటే నష్టపోయిన మొత్తానికి బీమాసంస్థ నుంచి ఆర్థిక సాయం అందుతుంది. ఇందులో భాగంగానే రైతులు నష్టపోకుండా ఉండటానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్బీమా పథకాన్ని అమలు చేస్తోంది. పంటనష్టం జరిగిందని తెలియగానే బీమా మొత్తంలో 25 శాతం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో జమచేస్తారు. వరద వంటి విపత్తులకు కూడా బీమా వర్తిస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు గోవిందరావు, జగన్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో సాంకేతిక పోలీస్

- ఏఐ ద్వారా సేవల వినియోగానికి చర్యలు
- ఫిర్యాదు నుంచి కోర్టు చార్జి షీట్ వరకు అంతా ఏఐతోనే
- బాధితుల మొర వింటూనే ఫిర్యాదును రాసిచ్చే సౌకర్యం
- నేరాన్ని బట్టి ఎఫ్ఐఆర్లో చేర్చాల్సిన సెక్షన్లు చెప్పేయడం
- డిఫెన్స్ లాయర్ ఏమి వాదిస్తారు చెబుతూనే కౌంటర్
- ప్రతి జిల్లాలో 20 పోలీస్ స్టేషన్ల వరకు వినియోగం




ధర్మవరం మేజర్ న్యూస్: పోలీసు వ్యవస్థలో ప్రయోగాత్మకంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ద్వారా సమర్థవంతమైన పార దర్శక సేవలు అందించాలని ఇప్పటికే ఈ వ్యవస్థ ద్వారా నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతం కాగా రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా 170 పోలీస్ స్టేషన్లో అమలు చేయడానికి ప్రభుత్వం గ్రీన్సి సిగ్నల్ ఇచ్చింది. ప్రత్యేకత ఏంటంటే నేరాన్ని బట్టి ఎఫ్ఐఆర్ లు చేర్చాల్సిన సెక్షన్లు చెప్పేస్తుంది .

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శక సేవలు.....**

పోలీసు వ్యవస్థలో ప్రయోగాత్మకంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా సమర్థవంతమైన పారదర్శక సేవలు అందించాలని నిర్ణయించింది. ఇప్పటికే ఈ వ్యవస్థ ద్వారా నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతం కాగా 170 పోలీస్ స్టేషన్లో అమలు చేయడానికి ఇది సిగ్నల్ ఇచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బాధితుల మొర వింటూనే ఫిర్యాదును రాసి ఇచ్చేస్తుంది. నేరాన్ని బట్టి ఎఫ్ఐఆర్ లో చేర్చాల్సిన సెక్షన్లు ఇట్టే చెప్పేస్తుంది. నేరం జరిగిన ప్రదేశంలో ఆధారాల సేకరణ నుంచి దర్యాప్తు దారి చెప్పడంతో పాటు డిఫెన్స్ లాయర్ ఏమి వాదిస్తారో చెబుతూనే కౌంటర్ కూడా సూచిస్తుంది. బాధితుడి ఫిర్యాదు నుంచి కోర్టులో చార్జ్ షీట్ వరకు అంత ఏఐతోనే నిర్వహించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది.

**పోలీస్ శాఖ నుంచి ఏఐ అమలుకు శ్రీకారం.....**

పోలీస్ శాఖ నుంచి మొదటగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను అమలు చేస్తున్నారు. ఏలూరు జిల్లా లో నిర్వహించిన ట్రయల్ రన్ సత్ఫలితాలు ఇస్తున్నాయి. తక్కువ ఖర్చుతో ఏఐ సాంకేతికతను వినియోగించుకోవచ్చు. ప్రతి జిల్లా నుంచి 20 పోలీస్ స్టేషన్లో వరకు ఏఐ ప్రవేశపెట్టాలని పోలీస్ శాఖ భావిస్తోంది. అత్యాధునిక సాంకేతికతతో ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా సేవలు అందించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యాన్ని ఏపీ పోలీసులు అందిపుచ్చుకున్నారు. ఏఐ సాయంతో టెక్నాలజీతో పోలీసుల ఎదగాలని అడుగులు వేస్తున్నారు. బాధితుడి ఫిర్యాదు నుంచి కోర్టులో చార్జ్ షీట్ వరకు అంతా ఏఐతోనే చేపట్టాలని పోలీస్ శాఖ భావిస్తోంది.

**ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ఆ(ఏఐ) పనితనం ఎలా.....**

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు రాయడానికి రైటర్ సహాయం తీసుకుంటారు.ఒక్కొక్కసారి బాధితులకే అర్థం కాని పరిస్థితి ఉంటుంది. విచారణకు వచ్చే సమయానికి బాధితునికి తన బాధ తప్ప. . ఫిర్యాదులో ఏమి ఉన్నాయో గుర్తు ఉండదు. కొన్నిసార్లు ఫిర్యాదుదారులు చెప్పిన దానికి కాగితంపై ఉన్నదానికి పొంతన ఉండదు. ఈ కారణంగా కోర్టులో కేసు ఓడిపోయే సంఖ్యకూడా అధికంగా ఉంటుంది .దీన్ని సరి చేసుకోవడానికి ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది దీన్ని గుర్తించిన పోలీస్ శాఖ ఏఐ సేవలు అమలు చేయడానికి చర్యలు ప్రారంభించింది. భాష,. ఎఫ్ఐఆర్ లో సెక్షన్లు నేర ఆధారాలు నిర్దేశ్యం చేయడం ఫోరెన్సిక్ ట్రిప్స్ ప్రాసిక్యూషన్, చార్జి షీట్ లో లోపాలను సరిచేయడం డిఫెన్స్ న్యాయవాది వాదనలు ఎదుర్కోవలసిన తీరును సైతం నిర్దేశం చేస్తుంది. దీనివల్ల నేరాలు తగ్గుముఖం పట్టడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పోలీస్ శాఖ భావిస్తోంది.

**సరళతరంగా జైళ్ల శాఖ.,...**

జైళ్ల శాఖ సైతం ఏఐని సమకూర్చుకుంటోంది. జైలు, రక్షణ, ములాకత్తును సరళము చేయడం బంధువులతో ఖైదీ మాట్లాడుకోవడానికి వీడియో కాల్, ఆన్లైన్లో, కోర్టు వాయిదాలకు వంటివన్నీ ఇకపై ఏఐ సాయంతో నిర్వహించేందుకు సమాయత్తమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల క్రితం నిర్వహించిన ఏఐ సమావేశంలో పలు అంశాలను వివరించారు. ఏఐతో ప్రతి ఖైదీ వారానికి రెండుసార్లు మొత్తం పది నిమిషాల పాటు వీడియో కాల్ మాట్లాడే అవకాశం కల్పించబోతున్నారు. కుటుంబ సభ్యుల సెల్ నెంబర్ ఖైదీ చెబితే ఒక రోజు ముందే ఆ నెంబర్కు ఏఐ సందేశం పంపుతుంది. మీకు జైలు నుంచి వీడియో కాల్ వస్తుంది. ఫోన్ చార్జింగ్ నెట్వర్క్ సరిగా ఉండేలా చూసుకోవాలని చెబుతుంది. అలాగే జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్న ఖైదీలను కోర్టు వాయిదాలకు తీసుకెళ్లాలంటే సిబ్బంది సెక్యూరిటీ వాహనం అదంతా పెద్ద ప్రయాసే... ఇకపై వాయిదా రోజు ఏ కోర్టులో హాజరు పరిచాల్సి ఉందో ఆ కోర్టుకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఖైదిను చూపించి పేరు చెబుతారు వీటివల్ల వ్యయ ప్రయాసలు పూర్తిగా తగ్గిపోయే అవకాశం మెండుగా ఉంటాయి.

**ఎక్కడ వినియోగించాలో అక్కడే....**

రాష్ట్రంలో 1020 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. మొదటి దశలో దాదాపు 170 పోలీస్ స్టేషన్లో అమలుకు పోలీసు శాఖ చర్యలు మొదలుపెట్టింది. ప్రతి ఉమ్మడి జిల్లాలో 30 నుంచి 40 పోలీస్ స్టేషనులో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ)ని ఎక్కడ వినియోగించాలో అక్కడ ఉపయోగిస్తున్నారని పోలీసు శాఖ చెబుతోంది. నేర పరిశోధనకు ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. నిందితులు తప్పించుకోవడానికి వీలు లేకుండా కేసులు పెట్టవచ్చు. అమలులోకి వస్తే పని కులబద్దరం అవుతుందని పోలీస్ శాఖ అధికారులు చెబుతున్నారు.


## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ వారి కార్యాలయము
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref.: బి1/38/2025 తేది: 03-07-2025

**ఫారమ్ నెం, VI (ఎ)**

(2013వ సంవత్సరం 30వ చట్టం పలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమాళి 2014లో రూల్ (19) సబ్ రూల్(1) ననుసరించి)

**ప్రాథమిక ప్రకటన**

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన కాకినాడ జిల్లా, తుని మండలం, వీరవరం గ్రామం నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా కొండ తవ్వకం నుండి వచ్చిన మట్టిని నిల్వ చేయు నిమిత్తం పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఎడమ కాలువ ఏర్పాటు చేయు నిమిత్తము భూమి అవసరమైనట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.ఐ.పి. ఎల్.ఎమ్.సి డివిజన్ నెం.4, తుని వారు సమర్పించిన లేఖ నెం. EE/PIPLMC/TUNI/DB/W34 R/328M, తేది: 13.06.2025 ద్వారా కోరి నందున, భూసేకరణ, నష్టపరిహారం, పునరావాస, పునరుపాధి కల్పన చట్టం- 2013 నందలి 11 వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందు మూలముగా నోటీసు జారీచేయబడినది.

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్ -1, రాజమహేంద్రవరం, వారికి, వారి సిబ్బందికి ఇందుమూలముగా అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్ -1, రాజమహేంద్రవరం వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ఈ ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్-15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనను ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది దినములలోగా కలెక్టరు / ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

**షెడ్యూలు**

జిల్లా: కాకినాడ మండలం : తుని గ్రామం : వీరవరం

| క్రమ సంఖ్య | ఎల్పి. ఎమ్. నెం. | వర్గీ కరణ | మొత్తం విస్తీర్ణం య. సెంట్లు | భూసేకరణ క్రింద విస్తీర్ణం య.సెంట్లు | పట్టాదారుని పేరు | సరిహద్దులు ఉత్తరం | సరిహద్దులు దక్షిణం | సరిహద్దులు తూర్పు | సరిహద్దులు పడమర | చెట్లు/ కట్టడములు వగైరా వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10 | (11) |
| 1 | 395 | జి.పి | 3.50 | 3.00 | శ్రీమతి జక్కిన ఇందిర (భర్త) వెంకట రమణ మూర్తి | రోడ్ | 128 | 396/1 | మామిడి తోట | --- |

సం/- కె. సతీష్
(భూసేకరణాధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, (భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ, యూనిట్ - 1, రాజమహేంద్రవరం

సం/- యస్. సరళావందనం,
స్పెషల్ కలెక్టర్, (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

సూర్య
విజయవాడ
శనివారం
5 జూలై 2025

suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# స్పిరిట్ లేటెస్ట్ అప్డేట్..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుసబెట్టి సినిమాలు చేస్తున్నాడు. ది రాజా సాబ్ చిత్ర షూటింగ్ చివరి దశలో ఉండగా హను రాఘవపూడితో ఫౌజీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ రెండు చిత్రాలు కూడా వేర్వేరు జోనర్లలో తెరకెక్కుతుండటంతో అభిమానులు ఈ సినిమాల కోసం ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. ఇక ఈ సినిమాల తర్వాత ప్రభాస్ నెక్స్ట్ చిత్రం దర్శకుడు సందీప్ రెడ్డి వంగాతో చేయనున్నాడు. స్పిరిట్ అనే టైటిల్తో తెరకెక్కనున్న ఈ సినిమాలో ప్రభాస్ ఓ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తాడు. అయితే, ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ నెలలో పట్టాలెక్కించేందుకు చిత్ర యూనిట్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వార్తతో అభిమానులు ఈ సినిమా ఎప్పుడెప్పుడు పట్టాలెక్కుతోందా.. ఎప్పుడెప్పుడు ఈ సినిమా నుంచి వరుస అప్డేట్స్ వస్తాయా అని మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# చరిత్ర సృష్టించిన 'హరి హర వీరమల్లు' ట్రైలర్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా వస్తుందంటే.. తెలుగు సినీ పరిశ్రమలో సరికొత్త రికార్డులు నమోదవ్వడం సహజం. తాజాగా 'హరి హర వీరమల్లు' ట్రైలర్ తో ఈ విషయం మరోసారి రుజువైంది. ట్రైలర్ విడుదలైన క్షణం నుండి అభిమానులు, ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ చూడని చారిత్రక యోధుడు పాత్రలో కనిపించడం అందరినీ ఆకర్షించింది. ట్రైలర్ లో ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా ఉందంటూ సినీ ప్రముఖులు సైతం ప్రశంసిస్తున్నారు. పవన్ కళ్యాణ్ కట్టిపడేసే లుక్స్, స్క్రీన్ ప్రజెన్స్ తో.. ఇటీవల కాలంలో వచ్చిన అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా 'హరి హర వీరమల్లు' ట్రైలర్ ప్రశంసలు అందుకుంటోంది.

'హరి హర వీరమల్లు' చిత్రం ట్రైలర్ నుంచే ఇండస్ట్రీ రికార్డులను బద్దలు కొట్టడం ప్రారంభిస్తుందని దర్శకుడు జ్యోతి కృష్ణ చెప్పారు. ఆయన మాటే నిజమైంది. 'హరి హర వీరమల్లు' ట్రైలర్ తెలుగులో కేవలం 24 గంటల్లోనే 48 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, తెలుగు సినిమాల పరంగా సరికొత్త రికార్డును నెలకొల్పింది. అన్ని భాషల్లో కలిపి దాదాపు 62 మిలియన్ల వ్యూస్ సాధించింది. దర్శకుడు జ్యోతి కృష్ణ ట్రైలర్ ను రూపొందించిన తీరు అందరినీ మంత్రం ముగ్దుల్ని చేసింది. ట్రైలర్ అందరి అంచనాలకు మించేలా ఉంది. వీరమల్లును ఆయన ఒక పాత్రగా కాకుండా, సినిమాటిక్ శక్తిగా మలిచారు. బలమైన భావోద్వేగాలు, అద్భుతమైన యుద్ధ సన్నివేశాల మేళవింపుతో ట్రైలర్ ను మలిచిన తీరు మెప్పించింది. దీని ప్రభావం అన్ని వర్గాల ప్రేక్షకులలో ప్రతిధ్వనిస్తోంది.

ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి తన నేపథ్య సంగీతంతో ట్రైలర్ ను మరోస్థాయికి తీసుకెళ్ళారు. విజువల్స్ కు ప్రాణం పోశారని చెప్పవచ్చు. తన సంగీతంతో అటు భావోద్వేగ సన్నివేశాలు, ఇటు యుద్ధ సన్నివేశాల గాఢతను పెంచారు. చారిత్రక కథకు తగ్గట్టుగా కీరవాణి అందించిన సంగీతం.. ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేస్తోంది.


ఛాయాగ్రాహకులు జ్ఞాన శేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస సన్నివేశాలను ఎంతో అందంగా చిత్రీకరించారు. ప్రతి ఫ్రేమ్ ఒక పెయింటింగ్ లా ఉంది. చారిత్రక కథకు తగ్గట్టు భారీతనాన్ని చూపిస్తుంటే.. కథలోని భావోద్వేగాన్ని, వీరమల్లులోని ఆవేశాన్ని చక్కగా కెమెరాలో బంధించారు. ఇక ప్రముఖ కళా దర్శకుడు తోట తరణి తన అద్భుతమైన సెట్ లతో ప్రేక్షకులను మొఘల్ యుగంలోకి తీసుకువెళ్లారు.మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.ఎం. రత్నం సమర్పణలో ఎ. దయాకర్ రావు నిర్మించిన ఈ చిత్ర నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయి. చిత్ర బృందం యొక్క ఆశయాన్ని, నైపుణ్యాన్ని ప్రతిబింబించేలా ట్రైలర్ ఉంది. అందుకే ప్రేక్షకులు, అభిమానులు, పరిశ్రమ వర్గాల నుండి ఏకగ్రీవంగా ప్రశంసలు అందుకుంటోంది.రాజ కుటుంబీకురాలుగా నిధి అగర్వాల్ కనిపించడం, ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్ స్క్రీన్ ప్రజెన్స్, సాయి మాధవ్ బుర్రా రాసిన శక్తివంతమైన సంభాషణలు కూడా ట్రైలర్ కు మరింత బలాన్ని జోడించాయి. ట్రైలర్ తోనే ఈస్థాయి సంచలనాలు సృష్టించిన 'హరి హర వీరమల్లు' చిత్రం.. జూలై 24వ తేదీన తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. తుఫాను ఇప్పుడే ప్రారంభమైంది. వీరమల్లు దానిని ముందుండి నడిపిస్తున్నాడు.

# 'కూలీ' నుంచి దహాగా అమీర్ఖాన్ లుక్



సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'కూలీ'కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ ()తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేర తో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు.ఈ రోజు మేకర్స్ అమీర్ఖాన్ ని దహాగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. గోల్డెన్ వాచ్, గోల్డ్ ఫ్రేం వున్న గ్లాసెస్ ధరించి సిగార్ తాగుతూ అమీర్ఖాన్ ఇంటెన్స్ లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. ఇది ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న మ్యాసీవ్ హైప్ను సూచిస్తోంది. రజనీకాంత్, నాగార్జునలతో పాటు సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్స్ గ్రాండ్ గా విడుదల చేయనుంది.ఇప్పటికే విడుదలైన ఫస్టుక్ పోస్టర్లు, టీజర్లు సినిమాపై భారీ క్రేజ్ను నెలకొల్పాయి. చికిటు సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. కలానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. ఆనిరుధ్ సంగీతం, గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ ఫిలోమిన్ రాజ్.ఈ చిత్రం 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్కి సిద్ధమవుతోంది.

# వైరల్ వయ్యారి సాంగ్ రిలీజ్




ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, తన డెబ్యు మూవీ 'జూనియర్' హైలీ ఎంటర్టైనింగ్ టీజర్లో తన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ తో అందరినీ ఆకట్టుకున్నాడు. రాధా కృష్ణ దర్శకత్వంలో వారాహి చలన చిత్రం బ్యానర్పై రజని కొర్రపాటి నిర్మించిన ఈ యూత్ఫుల్ ఎంటర్టైనర్ జూలై 18న విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్లలో డోస్ పెంచారు.ఒక పాట బిగ్ హిట్ అయి సోషల్ మీడియాలో సంచలనం సృష్టించినప్పుడు, అది వైరల్ పాట అనే లేబుల్ను సంపాదిస్తుంది. కానీ జూనియర్ విషయంలో మాత్రం... ఇక్కడ వైరల్ అవుతోందది పాట మాత్రమే కాదు హీరోయిన్ శ్రీలీ. సెకండ్ సాంగ్ వైరల్ వయ్యారికి కొత్త ఇమేజ్ ఇచ్చింది శ్రీలీల.రాక్స్టార్ దేవి శ్రీ ప్రసాద్ మాస్ ఎనర్జీతో నిండిన కంపోజిషన్ ఇచ్చారు. సాంగ్ అదిరిపోయింది. ౣా, హరిప్రియ ఇద్దరూ పాడిన స్టైల్ సాంగ్ని ఇంకో లెవల్కి తీసుకెళ్లింది. లిరిక్ రైటర్ కళ్యాణ్ చక్రవర్తి కూడా సూపర్ మోడర్న్ టచ్ ఇచ్చారు. యూత్తో కనెక్ట్ అయ్యేలా సోషల్ మీడియా లాంగ్వేజ్, ట్రెండీ ఫ్రేసెస్ తో హైలైట్ అయింది.కిరీటి రెడ్డి, శ్రీలీల కలిసి డాన్స్ అదరగొట్టారు. కిరీటి స్టెప్పుల్లో గ్రేస్ చూపిస్తే, శ్రీలీల తన అద్భుతమైన ఎక్స్ప్రెషన్స్, ఎలిగెన్స్తో ఆకట్టుకుంది. అందమైన సెట్లో షూట్ చేసిన వైరల్ వయ్యారి పాట క్యాచి మ్యూజిక్, ట్రెండీ లిరిక్స్, కలర్ ఫుల్ విజువల్స్ తో ఈ సాంగ్ ఈ ఏడాది వైరల్ చార్ట్బస్టర్ హిట్ కానుంది. ఈ సినిమాకి కె.కె. సెంథిల్ కుమార్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. రవీందర్ ప్రొడక్షన్ డిజైనర్, పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రఫీ, నిరంజన్ దేవరమనే ఎడిటర్. కళ్యాణ్ చక్రవర్తి త్రివురనేని డైలాగ్ అందిస్తున్నారు.

# యన్సీ24 సెకండ్ షెడ్యూల్ ప్రారంభం



యువసామ్రాట్ నాగ చైతన్య 'తండేల్' సంచలన విజయం తర్వాత విరూపాక్ష ఫేం కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ నెవర్ బిఫోర్ మిథికల్ థ్రిల్లర్ ని చేస్తున్నారు. ఈ జానర్ ని రీడిఫైన్ చేసే సినిమాటిక్ వండర్. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారు. బాపినీడు సమర్పిస్తున్నారు. టీం ఇటీవల మొదటి షూటింగ్ షెడ్యూల్ను పూర్తి చేసింది. రషెస్ తో థ్రిల్గా ఉంది. ఇప్పుడు, మరింత ఉత్సాహంతో హైదరాబాద్లో నెల రోజుల పాటు జరిగే కీలకమైన రెండవ షెడ్యూల్ను ప్రారంభించారు. ఈ షెడ్యూల్ లో ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ షెడ్యూల్ లో నాగ చైతన్య, ఇతర పరిశ్రమల నుండి ప్రముఖ నటులు కూడా పాల్గొంటున్నారు. ఈ చిత్ర షూటింగ్ హైదరాబాద్లోని మూడు ప్రధాన ప్రదేశాలలో జరుగుతుంది. నాగ చైతన్య ఒక చేతిలో గొడ్డలి, మరో చేతిలో జూట్ రోప్ పట్టుకుని కనిపిస్తున్న న్యూ పోస్టర్ను మేకర్స్ విడుదల చేశారు. ' , ,అనే లైన్ ఇంట్రస్టింగ్ గా వుంది. నాగ చైతన్య కెరీర్లో హయ్యెస్ట్ బడ్జెట్తో నిర్మిస్తున్న చిత్రమిది. ఇందులో ఆయన ట్రాన్స్ ఫర్మేషన్ బిగ్గెస్ట్ హైలెట్ గా ఉండబోతోంది. ఇది మరింత బజ్ను పెంచుతుంది. టైటిల్, ప్రధాన తారాగణాన్ని త్వరలో అనౌన్స్ చేస్తారు. ఇప్పటికే మేకర్స్ ది ఎక్స్కవేషన్ బిగిన్స్ అనే గ్రిప్పింగ్ కాన్సెప్ట్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోకు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది.ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు. అజనీష్ బి లోక్నాథ్ సంగీతం అందించగా, రఘుల్ ధరుమాన్ సినిమాటోగ్రఫర్. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్గా, నవీన్ నూలి ఎడిటర్గా వ్యవహరిస్తున్నారు.

# 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ చిత్రం నుండి డాలీ ధనుంజయ్ లుక్



సప్త సాగరాలు దాటి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు హేమంత్ రావు, తాజాగా 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ అనే టైటిల్తో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నారు, ఈ చిత్రంలో వుష్ప చిత్రంలో అలరించిన నటుడు డాలీ ధనుంజయ నటిస్తుండగా.. కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు. జె.ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది, శరవేగంగా షూటింగ్ జరువుకుంటున్న ఈ సినిమా నుండి డాలీ ధనుంజయ్ న్యూ లుక్ ను విడుదల చేసారు చిత్ర యూనిట్. డిఫరెంట్ గా మ్యాన్ లీ లుక్ లో ఉన్న ధనుంజయ్ లుక్ కు మంచి రెస్పాన్స్ లభిస్తోంది. పుష్ప 1,2 చిత్రాలతో పాపులర్ అయిన డాలీ ధనుంజర్ 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ చిత్రంలో డిఫరెంట్ రోల్ లో నటించారు.విజే ఫిలిమ్స్ బ్యానర్ పై డాక్టర్ వైశాక్ జే. గౌడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జైలర్ 2, పెద్ది చిత్రాల్లో నటిస్తోన్న శివరాజ్ కుమార్ ఈ సినిమాలో మరో విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నారు.

చరణ్ రాజ్ సంగీతం అందిస్తోన్న ఈ సినిమాకు అద్వైత గురుమూర్తి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విశ్వాస్ కశ్యప్ ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు.

ఎమోషన్స్ తో కూడిన యాక్షన్ థ్రిల్లర్ "666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్" చిత్రం కన్నడ తో పాటు తెలుగులో ఒకేసారి విడుదల కాబోతోంది.

# మిస్టీరియస్ టీజర్





అలనాటి 'రక్త కన్నీరు' నాగభూషణం మనవడు అబిద్ భూషణ్ హీరోగా బిగ్ బాస్ ఫేమ్ రోహిత్ సహాని జంటగా వస్తున్న చిత్రం మిస్టీరియస్.ఆష్లీ క్రియేషన్స్ బ్యానర్ పై ఉషా మరియు శివాని నిర్మించిన ఈ చిత్రానికి మహి కోమటిరెడ్డి దర్శకత్వం వహించారు.రియా కపూర్ మరియు మేఘనా రాజ్పుత్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ చిత్రం నుండి ఇప్పటికే రిలీజ్ చేసిన రెండు పాటలతో సినిమా మీద అంచనాలు పెరిగాయి.

ఇక తాజాగా ఈ చిత్ర టీజర్ను ఘనంగా లాంచ్ చేసింది మూవీ టీమ్ ఈ సందర్భంగా డైరెక్టర్ మహి కోమటిరెడ్డి మాట్లాడుతూ సస్పెన్స్ జానర్ లో వస్తున్న ఈ సినిమా ఆడియన్స్ కి సరికొత్త ఎక్స్పీరియన్స్ ఇస్తుందని ,తాజాగా టీజర్ కి వచ్చిన రెస్పాన్స్ తో సినిమా సక్సెస్ పై మరింత కాన్ఫిడెన్స్ పెరిగిందని చెప్పుకొచ్చారు.

ఇక నిర్మాతలు ఉషా మరియు శివాని మాట్లాడుతూ సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించామని ,టీజర్ అందరికీ నచ్చడం సంతోషమని,ఫ్యూచర్లో మరిన్ని మంచి సినిమాలతో ఆడియన్స్ ని ఎంటర్ టైన్ చేస్తామని తెలిపారు.

ఇక సినిమాలో జంటగా నటించిన అబిద్ భూషణ్, రోహిత్ సహాని మాట్లాడుతూ ఇంతమంచి అవకాశాన్ని ఇచ్చిన డైరెక్టర్ ,ప్రొడ్యూసర్స్ కి చాలా థాంక్స్ అని ,ఇప్పటికే రిలీజ్ అయిన రెండు పాటలు మంచి టాక్ తెచ్చుకోవడంతో పాటు రిలీజ్ అయిన టీజర్ కి కూడా మంచి అప్లాజ్ రావడం ఆనందంగా ఉందని తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఇక ఈ టీజర్ లాంచ్ ఈవెంట్లో సినిమా నటీనటులు ,యూనిట్ అంతా పాల్గొని సందడి చేయడం విశేషం.

# కొత్తపల్లిలో ఒకప్పుడు టీజర్



రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా, మీనింగ్ ఫుల్ ఎంటర్ టైనింగ్ సినిమాలకి సపోర్ట్ ని కంటిన్యూ చేస్తోంది. ఈసారి 'కొత్తపల్లిలో ఒకప్పుడు' రూరల్ కామెడీ ఎంటర్టైనర్ ని ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తోంది. నటి, నిర్మాత ప్రవీణ పరుచూరి ఈ సినిమాతో డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ నిర్మించిన ఈ చిత్రం పల్లెటూరి జీవితాన్ని, సరదాలని అద్భుతంగా చూపించబోతోంది.గాసిప్తో సందడి చేసే పల్లెటూరి నేపథ్యంలో సాగే కొత్తపల్లిలో ఒకప్పుడు టీజర్ కలలు, విలేజ్ డ్రామా ఒకదానితో ఒకటి కలిసిపోయే వరల్డ్ పరిచయం చేస్తుంది. మనోజ్ చంద్ర రికార్డ్ డ్యాన్స్ స్టూడియోని నడువుతున్న యువకుడిగా కనిపించాడు. అతను డ్యాన్స్ పార్ట్నర్ కోసం వెదుకుతున్నప్పుడు ఊహించని సమస్యలలో చిక్కుకుంటాడు.కొత్తపల్లిలో ఒకప్పుడు రిఫష్గా ఉండే రస్టిక్ టోన్ లో ఆకట్టుకుంది. సినిమాటోగ్రాఫర్ పెట్రోస్ ఆంటోనియాడిస్, గ్రామీణ జీవితాన్ని అద్భుతంగా చూపించాడు. మణిశర్మ సంగీతం సమకూర్చగా, వరుణ్ ఉన్ని అందించిన నేపథ్య సంగీతం టీజర్ ఫన్ ని ఎలివేట్ చేసింది.ఈ చిత్రంలో మోనికా టి, ఉషా బోనెల కూడా ప్రముఖ పాత్రల్లో నటించారు. టీజర్లో పెర్ఫార్మెన్స్ లో చాలా నేచురల్ గా ఆకట్టుకున్నాయి. గురుకిరణ్ బత్తుల కథ, సంభాషణలను అందించారు. డైరెక్టర్ ప్రవీణ పరుచూరి నెరేటివ్ కి చక్కని సున్నితత్వాన్ని తీసుకువచ్చారు.టీజర్ అందరినీ ఆకట్టుకుంది. సినిమాపై ఆసక్తిని పెంచింది.ఈ చిత్రం జూలై 18న థియేటర్లలో విడుదల కానుంది.



# గేమ్ ఛేంజర్ ఎఫెక్ట్...

ఆ డ్రీమ్ ప్రాజెక్ట్ అసాధ్యం! శంకర్ ప్రస్తుతం తదుపరి సినిమా పనిలో ఉన్నాడని అంతా భావిస్తున్నారు. కానీ ఆయనతో వర్క్ చేయడంకు ఏ హీరో కూడా ముందుకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొంది ఈ ఏడాది ఆరంభంలో సంక్రాంతి కానుకగా వచ్చిన 'గేమ్ ఛేంజర్' తీవ్రంగా నిరాశ పరిచిన విషయం తెల్సిందే. శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ సినిమాను దిల్ రాజు భారీ బడ్జెట్తో నిర్మించాడు. గేమ్ ఛేంజర్ సినిమాతో చాలా నష్టపోయాం అని స్వయంగా నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ లు పలు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చారు. గేమ్ ఛేంజర్ సినిమా తర్వాత దర్శకుడు శంకర్ కనీసం మాట్లాడలేదని నిర్మాత శిరీష్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. శంకర్ ప్రస్తుతం తదుపరి సినిమా పనిలో ఉన్నాడని అంతా భావిస్తున్నారు. కానీ ఆయనతో వర్క్ చేయడంకు ఏ హీరో కూడా ముందుకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు.శంకర్ ఒకప్పుడు సౌత్ ఇండియాలోనే కాకుండా పాన్ ఇండియా రేంజ్లో టాప్ డైరెక్టర్. ఆయన నుంచి వచ్చిన ఎన్నో సినిమాలు బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాయి. కానీ అది అంతా గతం.. ఇప్పుడు మాత్రం ఆయన సినిమాలు అసలు ఆడటం లేదు. గత దశాబ్ద కాలంగా ఆయన తీవ్రమైన ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాడు. ఇండియన్ 2 అంటూ చేసి అట్టర్ ఫ్లాప్ అయ్యాడు, ఇండియన్ 3 విడుదల ఉందని అంటున్నారు. అది ఉంటుందా లేదా అనేది ఇంకా తెలియడం లేదు. ఇక గేమ్ ఛేంజర్ తెలుగు, తమిళ భాషల్లో చవిచూసిన ఫలితం మెగా ఫ్యాన్స్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శంకర్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.గేమ్ ఛేంజర్ సినిమా హిట్ అయ్యి ఉంటే దర్శకుడు శంకర్ ఇప్పటికే ఇండియన్ 3 సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు పూర్తి చేసే వాడు, అంతే కాకుండా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'వేల్పారి' ని కూడా మొదలు పెట్టేవాడు. గేమ్ ఛేంజర్ ప్రమోషన్ సమయంలో దర్శకుడు శంకర్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. వెంకటేషన్ రాసిన తమిళ నవల 'వీర యుగ నాయగన్ వేల్పరి' ను సినిమా రూపంలో తీసుకు వచ్చేందుకు స్క్రిప్ట్ రెడీ చేస్తున్నట్లు చెప్పుకొచ్చాడు. ఆ సమయంకు స్క్రిప్ట్ వర్క్ సగానికి పైగానే పూర్తి అయిందని, మూడు పార్టుగా వేల్పరి సినిమాను తీసుకు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నట్లుగా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు.

భారీ బడ్జెట్తో, భారీ స్టార్ కాస్టింగ్తో వేల్పరి సినిమాను శంకర్ అనుకున్నాడు. కానీ గేమ్ ఛేంజర్ మొత్తం మార్చేసింది. ఆయన వింటేజ్ సినిమాలను చూసి ఇప్పుడు ఆయనతో సినిమాలు చేసేందుకు నిర్మాతలు ముందుకు వచ్చే పరిస్థితి లేదు. కొత్త నిర్మాణ సంస్థలకు ఇప్పటికే లైకా ప్రొడక్షన్స్, దిల్ రాజు ప్రొడక్షన్స్కి ఏం జరిగిందో తెలుసు. అందుకే శంకర్తో సినిమా అంటే బాబోయ్ నీకో దండం అన్నట్లుగా వెనక్కి తగ్గుతున్నారు. ఇక స్టార్ హీరోలు ఇంతకు ముందు శంకర్ దర్శకత్వంలో నటించాలని కలలు కంటూ ఉండే వారు. కానీ ఇప్పుడు ఆ స్టార్ దర్శకులు శంకర్కి దొరక్కుండా తిరుగుతున్నారు. చిన్న హీరోలు కూడా శంకర్ సర్తో అవసరమా అన్నట్లుగా భయపడుతున్నారు. ఇలాంటి సమయంలో శంకర్ తేరుకోవాలన్నా, ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్ పట్టాలెక్కాలన్నా దాదావు అసాధ్యం అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు. మొదట ఆయన అంతా కొత్త వారితో చిన్న సినిమాను తీసి, తనను తాను నిరూపించుకోవాల్సి ఉంది. అప్పుడు ఆయన మళ్లీ ఫామ్లోకి వచ్చినట్లు అవుతుందని నెట్టింట కొందరు చర్చించుకుంటున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044